Regd. No. M. 1118

సంపుటం 46· సంచిక 36

ఈ వారము
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదివినారా?

ఆంధ్రపత్రిక

FOUNDER · DESODHARAKA K.NAGESWARA RAO

శుక్రవారం 8-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 న॥ పై॥

కె.వి.వోర్‌గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణకు ఎగుమతులు నిషేధించాలి

ఢిల్లీకి రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 6: బియ్యంధరలను స్థిరంగా వుంచే నిమిత్తం ఈరాష్ట్రం నుండి ఎగుమతులను నిషేధిస్తూ ఉత్తర్వు జారీచేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్రంలోని లైసెన్సు పొందిన వర్తకులనుండి బియ్యాన్ని కొని ఎద్దడినెలల్లో చౌకధర దుకాణాలకు సరఫరా చేసేందుకు నిల్వచేయాలనికూడా ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఇందుకు అవసరమైన చర్యలనుకూడా ప్రభుత్వం తీసుకుంటున్నది.

వరిదిమణుగుల ధాన్యంగాని, బియ్యంగాని నిల్వచేసిన రైతులు ప్రభుత్వ వుత్తర్వుక్రింద లైసెన్సు తీసుకొనటం అవసరమా, కాదా అనే సందేహం ఇటీవల ప్రభుత్వంవారి దృష్టికి వచ్చింది. లైసెన్సు తీసుకోవాలని నిర్బంధించాలనే వుద్దేశ్యం ప్రభుత్వానికి లేదనీ అందులకు ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని స్పష్టం చేసూ లైసెన్సింగ్ వుత్తర్వుకు సవరణ జారీ చేస్తున్నారనీ ప్రకటించబడింది.

మిల్లర్లు, వర్తకులు కొనుగోలు పన్నుకు సరిపడిన మొత్తమును వుత్పత్తి దార్లకు చెల్లించే ధరలో తగ్గిస్తున్నారనే ఫిర్యాదు ఒకటి వుంది. అది యదార్థంకాదని ప్రభుత్వం భావిస్తోంది. కొనుగోలుదారే పన్ను చెల్లించవలసివుంది. అమ్మే వుత్పత్తిదారుకు ఏమీ సంబంధంలేదని ప్రభుత్వం స్పష్టం చేశారు. బిచ్చికంగా సరుకును ఎవరు ఇచ్చినా సరుకు భాగంలే సేకరించటానికి ఆక్షేపణ ఏమీ లేదనికూడా ప్రభుత్వంవారు స్పష్టంచేశారు.

వజ్రాల దొంగ

కలకత్తా, మే 7: పాన్ అమెరికన్ విమానంలో రంగూన్ బట్టున్న ఒక ఆస్ట్రియా దేశీయునివద్ద, రు 550 వేల విలువగల వజ్రాలను కట్టమ్ను అధికారులు, రాత్రిపట్టుకొన్నారు. వీటిని యితడు ఒక గొట్టంలో పెట్టి, తన దుస్తులలోనే దాచిపెట్టాడు. ఈ ప్రయాణీకుణ్ణి నిర్బంధంలో ఉంచారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు

ఒక స్థానానికి శ్రీమతి శారదా భార్గవ ఎన్నిక

న్యూఢిల్లీ, మే 6: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులుగా శ్రీమతి శారదాభార్గవ, శ్రీ హెచ్. సి. హెడా, పండిత మునిశ్వర్ దత్ ఉపాధ్యాయ ఎన్నికైనారు.

ఈ పార్టీకి లోక్ సభనుంచి ఇద్దరినీ రాజ్యసభనుంచి ఒకరినీ కార్యదర్శులుగా ఎన్నుకోవటం మామూలు. ఈ మూడు స్థానాలకూ ఈయేడు పదకొండుమంది పోటీ చేశారు. కార్యదర్శిగా ఒక మహిళ ఎన్నిక కావటం ఇదే మొదటిసారి.

పార్టీ కోశాధికారిగా శ్రీ కమలనయన బజాజ్ పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

కంపెనీ చట్ట సవరణ బిల్లు

పరిశీలక సంఘానికి సమర్పణ

న్యూఢిల్లీ, మే 6: కంపెనీ లా సవరణ చట్టాన్ని లోక్ సభ నేడు సమిష్టి పరిశీలక సంఘం ముందుకుపంపించింది. ఇంతకుముందు జరిగిన చర్చలో సభ్యులు బినామీ కంపెనీల వ్యవహారాలను గురించి, మేనేజింగ ఏజన్సీ పద్ధతివల్ల జరుగుతున్న అక్రమాలను గురించి మాట్లాడారు.

వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిపట్ల ప్రభుత్వం వైముఖ్యాన్ని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఇష్ట ప్రకారం విటిని రద్దుచేయడానికి అవకాశం ఈ బిల్లువల్ల లభిస్తున్నదని కూడా చెప్పారు.

ఒక కంపెనీ లాభాలు బాగా పెరిగిపోయినాయి గనుక, ప్రభుత్వం ఆ కంపెనీ మేనేజింగ్ ఏజన్సీ కమీషన్‌ను తగ్గించిందని ఆయన తెలియజేశారు.

ఉచిత నిర్బంధ విద్యకు 27 కోట్లు

మూడువంతులు కేంద్ర ప్రభుత్వమే భరించాలి

['ఆంధ్ర పత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, మే 7: తృతీయప్రణాళిక మొదటి సంవత్సరంనుండి రాష్ట్రంలో అమలుజరుపదలచిన నిర్బంధ ప్రాథమికవిద్యాపథకంక్రింద అయ్యే ఖర్చులో నూటికి 75 వంతులు భరించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఈ పథకం అమలుకు రు 27 కోట్ల 24 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. సంవత్సరాలవారీగా ఖర్చు యిల్లా ఉంటుంది.

1961-62 రు 136 లక్షలు, 1962-63 రు 291 లక్షలు, 63-64 రు 514 లక్షలు, 64-65 రు 773 లక్షలు, 1965-66 రు 1010 లక్షలు.

పిల్లలుగాని, పిల్లగానికి ఆరవవిట పాఠశాలలోచేరి 11 ఏడు వచ్చేవరకు చదవాలని పథకంలో నిర్ణయించారు.

ఈ వయస్సుమధ్య పిల్లలు 48 లక్షల వరకు వుంటారు. అందులో 27 లక్షల మందికి ఇప్పుడు విద్యాసౌకర్యాలు వున్నాయి. చదువుకుంటున్నారు. ఈ పథకంక్రింద మరో 21 లక్షలమంది చేరుతారు. వీరికి చదువు చెప్పేందుకు 52 వేల అధ్యాపకులు కావలసి వుంటారని అంచనా వేశారు. పరిగ్గా, మానకుండా పాఠశాలకు వచ్చే పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇస్తారు. పాఠ్యపుస్తకాలను, పలకలు, మధ్యాహ్నంభోజనం ఉచితంగా ఏర్పాటు చేస్తారు. గ్రామాలలో పనిచేసే ఉపాధ్యాయినులకు గృహవసతి చూపిస్తారు.

ఈ పథకం అమలుకు సంబంధించిన వివరాలను తయారుచేయటకు, ఏ ఏ గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేయాలో నిర్ణయించటానికి ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసరు ఉద్యోగాన్ని మంజూరుచేశారు. ఈ ఉద్యోగి ఎన్ని ప్యాఠ్యపుస్తకాలు కావాలో, బోధనా పాఠశాలలను ఎక్కడ ఎన్ని స్థాపించాలో, ఉర్దూ, తమిళం లాంటి భాషల్లో బోధన. జరుగవలసిన స్థలాలు ఏమిటోకూడా పరిశీలిస్తారు.

మద్రాసియా, మే 6: లైబీరియాలో అసలు విగ్ పార్టీ ఎన్నికల్లో నెగ్గింది. దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు స్థానాలు, పార్లమెంటులో 32 స్థానాలు వీరిపరం అయినాయి.

లైబీరియాలో, ఇంతకీ, ఈ అసలు విగ్ పార్టీతప్ప ఇంకోపార్టీ లేదు.

110 అడుగుల బుద్ధ విగ్రహం

పాట్నా, మే 6: బుద్ధభగవానుని విగ్రహం ఒకటి 110 అడుగుల ఎత్తుఉంచేటట్లుగా తయారు చేయించి, తాము కట్టిస్తున్న కొత్తపేట మధ్యభాగంలో ప్రతిష్ఠించటానికి ఇక్కడి బుద్ధ గృహనిర్మాణ సంఘంవారు తలపెట్టారు. ఇంత ఎత్తు విగ్రహం భారతదేశంలో ఇంతవరకూ లేదు.

ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులనూ కొద్దిదేశాలు ఇచ్చే విరాళాలతోనూ ఈ విగ్రహాన్ని తయారు చేయిస్తారట. ఈ సందర్భంలో యీ సమాకార సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఉపేంద్రమహారథి త్వరలోనే బర్మా, జపాన్ వెడతారని తెలిసింది.

చక్కెర ఎగుమతి చట్టం సక్రమమైనదే

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 6: 1958 పంచదార ఎగుమతుల ప్రోత్సాహం చట్టం సక్రమమేనని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

ఈ చట్టాన్ని పురస్కరించుకొని, విదేశీద్రవ్యం సముపార్జనకోసం ఎంతెంత పంచదారను ఇతరదేశాలకు ఎగుమతి చేయవచ్చో నిర్ణయించే అధికారం ప్రభుత్వం చేతుల్లోకి వచ్చివుంది. ఇట్లా తమ అధికారాన్ని ప్రభుత్వం పుచ్చుకోవడం అక్రమం అని, రాజ్యాంగ విరుద్ధం అని, ఉత్తరప్రదేశ్ లోని లాల్ కృష్ణ పంచదారమిల్లులు, శివప్రసాద్ పంచదారమిల్లులు, రిట్ దరఖాస్తులు వేశాయి. సుప్రీంకోర్టువారు ఈ దరఖాస్తులను కొట్టివేసి, ఆ చట్టం సక్రమమేనని తేల్చివేశారు.

1958 చట్టంప్రకారం ప్రభుత్వం హస్తగతం అవుతున్న అధికారాలు ఇవి." దేశంలో దొరికే పంచదార మొత్తాన్ని, దేశం అవసరాలకు కావలసిన పంచదార మొత్తాన్ని ఆరాలు తీసి, విదేశీద్రవ్యాన్ని ఆర్జించేనిమిత్తం ఒక నోటిఫికేషన్‌ద్వారా ఎంత పంచదార ఎగుమతిచేయవచ్చో ప్రభుత్వం నిర్ణయించవచ్చు. అయితే ఏసందర్భంలోను, ఈ ఎగుమతి, దేశంలో ఉత్పత్తి అయిన పంచదారలో 20% కు మించకూడదు. (2) ఈ చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం ఒక ఎగుమతుల ఏజన్సీని (భారతీయ పంచదారమిల్లుల అసోసియేషన్) నియమించింది. వీరుకోరినంటనే, దేశంలో ప్రతిమిల్లు, ఆ మిల్లుకని నిర్ణయించిన కోటాప్రకారం ఎగుమతికోసం పంచదారను, ఆ ఏజన్సీ పరం చెయ్యాలి. (3) అట్లా చెయ్యని పక్షంలో ప్రభుత్వం ఆ మిల్లు పంచదారపై అదనపు ఎక్సైజు సుంకాన్ని విధిస్తుంది.

ఇప్పుడు రిట్ దరఖాస్తులదారులు ఈ అధికారాలను గురించి ఇట్లా వాదించారు: ఇతర సరుకులమీద లేని నిర్బంధాలను, పంచదారమీద విధించటం న్యాయంగాలేదు. పైగా, ఈ నిర్బంధాలవల్ల రాజ్యాంగంలోని 14 (1) (జి) అధికరణంక్రింద వ్యాపారస్తులకు ఇచ్చివున్న స్వేచ్ఛను ప్రభుత్వం హరించినట్లయిపోతోంది. అంతేగాక మా ఆస్తులను, పరిహారంలేకుండా బలవంతంగా అక్రమించుకున్నట్లుగూడా అవుతోంది. ఇది రాజ్యాంగంలోని 31 వ అధికరణానికి పూర్తిగా వ్యతిరేకం.

"ఇందులో ఇంకో విషయంకూడా వుంది. ఈ పంచదారను విదేశాలలో నష్టానికి అమ్ముతున్నారు ఈ సరుకును అమ్ముతున్న ఏజన్సీభర్తులు మెందలైవన్నిటోను, ఆ తర్వాతనే యిజమానులకు డబ్బు ఇస్తున్నారు. ఇట్లా మాకు చాలా నష్టం వాటిల్లుతోంది.

సుప్రీంకోర్టులో అధికసంఖ్యాన్యాయమూర్తుల తీర్పునుబట్టి ఈ దరఖాస్తు వీగిపోయింది. న్యా॥ శ్రీ హిదాయతుల్లా ఈ తీర్పును వదినారు పంచదారను గురించి ప్రభుత్వం కక్షకట్టినటు చెప్పడానికి వీలులేదని. దేశంలో ఏయే సరుకులకు విదేశద్రవ్యాన్ని ఆర్జిస్తారో తెలుసుకుని సేకరిస్తు ప్రభుత్వానికి వున్నట్లు, మరి ఇంకవరికీ లేదని ఈ తీర్పులో ఆయన పతించారు.

ఈ చట్టంవల్ల దరఖాస్తు దారులు హక్కులకు భంగం వాటిల్లడం లేదని గూడా న్యాయమూర్తి తెలియజేశారు. ఎగుమతికోసం తీసుకుంటున్న పంచదారవల్ల నష్టంఐతే ఆ నష్టాన్ని భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం తగు విసులు బాట్లుకల్పించిందిగాబట్టి నష్టాన్ని గూర్చి ప్రస్తావించి లాభంలేదని చెప్పారు. కంట్రోలుధర ప్రకారం పంచదారను అమ్మం సాధ్యంకావడం లేదని ధరఖాస్తు దారులు చేసిన వాదాన్నిగూడా న్యాయమూర్తి త్రోసివేశారు.

3-వ ప్రణాళికలో సంక్షేమ పథకాలు

శ్రీమతి దుర్గాబాయ్ వివరణ

అహమ్మద్ నగర్, మే 7: మూడవ ప్రణాళికలో గ్రామాల్లో సాంఘిక సంక్షేమ ప్రాజెక్టుల ఆచరణకు ప్రాధాన్యం ఉంటుందని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్ ముఖ్ చెప్పారు.

ఇంతవరకు గడించిన అనుభవం దృష్ట్యా యీ ప్రాజెక్టుల ప్రధానఅంశాలను మార్చటం జరుగుతుందని మహిళా సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి దుర్గాబాయ్ తెలియజేశారు.

విశ్వవిద్యాలయ ఆర్థికసంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్ ముఖ్ కూడా ప్రసంగించారు.

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీకి యంత్రాలు

అవకాశాలు పరిశీలించి సిఫార్సు చేయడానికి నిపుణుల రాక

విజయవాడ, మే 6. విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీని యేర్పాటుచేసే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు. 19.9-60 బడ్జెట్ లో ఇందుకు రు. 2 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. విదేశాలనుంచి తెప్పించవలసిన యంత్రాల దిగుమతి విషయంలో సహాయపడవలసినదిగా ఐక్యరాజ్యసమితి శిశుసంక్షేమనిధికి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసింది.

ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఈ ప్రాంతంలోగల అవకాశాలను పరిశీలించి, ఎటువంటి యంత్రాలు కావలసినది, ఏవిధమైన సాంకేతిక సహాయం కావలసినదీ సిఫార్సు చేసేందుకు ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ, శిశుసంక్షేమ నిధి తలూకు ఆరుగురు నిపుణులు నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. పాడి కేంద్రాల అభివృద్ధిశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ వి. సి వర్మ, ఆంధ్రప్రదేశ్ పశుసంపదశాఖ తాత్కాలిక డైరెక్టరు శ్రీ కె. జె. దేవదానం కూడా ఈ నిపుణులవెంట వచ్చారు, పరిసర గ్రామాలలో వీరు పర్యటించి ప్రముఖ వ్యవసాయదారులను కలుసుకుని మాట్లాడుతారు. ఈ నిపుణులపేర్లు డాక్టరు హాన్స్ పియర్సన్, ఏయ్ గూర్తుఘోషిఘ, టి. ఈస్ వుడ్ ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ తలూకు నిపుణులు ఆర్. ఎ. హిల్, ఎ. ఆర్. ఆర్. లాసిఫ్, పి. ఎమ్. లార్సన్, వీరు శిశుసంక్షేమనిధి తలూకు నిపుణులు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం అనుచితం: సెనెటర్ ఫుల్‌బ్రైట్ నిశిత విమర్శ

వాషింగ్టన్, మే 6: పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయాన్ని అమెరికా సెనెట్ విదేశీవ్యవహారాల సంఘం అధ్యక్షుడు సెనెటర్ ఫుల్‌బ్రైట్ నేడు గట్టిగా విమర్శించారు.

అమెరికా రక్షణ సహాయంయొక్క ఔచిత్యాన్ని గూర్చి అమెరికా రక్షణ శాఖ సరిగ్గా వివరించలేక పోయింది, ఆ సహాయం అవసరాన్ని సరిగ్గా రుజువుపరచలేక పోయిందనికూడా ఆయన అన్నారు.

అమెరికా రక్షణశాఖ కార్యదర్శి శ్రీ నీల్ మేకెల్ రీ ఈ సంఘంముందు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు కోరిన 160 కోట్ల డాలర్ల రక్షణ సహాయాన్ని సమర్థించడానికి పూనుకున్నారు. ఈ సందర్భంలోనే పాకిస్తాన్ ప్రసక్తి వచ్చింది. "నైనా మీద, రష్యామీద, పాకిస్తాన్ త్రిప్పి, ఆదేశానికి మనం ఈ సహాయం చేస్తున్నాము. ఇప్పుడు టిబెట్టులో నైనా గురంతం అనంతరం భారతదేశంగూడా పాకిస్తాన్‌తో రాజీపడానికి ప్రయత్నిస్తోంది" అని శ్రీ మేకెల్‌రాయ్ ఈ సందర్భంలో చెప్పారు.

అప్పుడు సెనెటర్ ఫుల్‌బ్రైట్ ఇల్లా అన్నారు: "అందుకే గావుల్ను పాకిస్తాన్ మొదటగా, భారతదేశం విమానాన్ని నేలకూల్చింది."

శ్రీ మేకెల్‌రాయ్, పాకిస్తాన్ ఈ గురంతాన్ని ఈసందర్భంలో సమర్థించారు. భారతదేశం విమానం పాకిస్తాన్ సరిహద్దులను దాటిందిగనుక, ఈ కాల్పులు జరిగాయి. దాన్నిగురించి అనుమానం ఏమీలేదు" అన్నారు.

ఒక పెద్ద ప్రాజెక్టుకు కొత్తరకం పరపతి

రాష్ట్రప్రభుత్వానికి రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నర్ సలహా

హైదరాబాదు, మే 7: ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టును 'ఫుల్ ఫైనాన్సు' (సర్వ పరపతి) పద్ధతి ననుసరించి నిర్మించడానికి రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ బి. వెంకటప్పయ్య ఒక సిఫార్సుచేశారు.

ఈ పథకం స్వరూపం యీ విధంగా వుంటుంది. అన్ని రకాల పరపతులలోనూ ఈ ప్రాజెక్టును నిర్మించాలి. ఇందులో సహకారశాఖ, వ్యవసాయశాఖ, సమాజవికాస కార్యక్రమ శాఖ అన్ని కలిసి పనిచేస్తాయి, ప్రాజెక్టుకు కావలసినడబ్బును కూడా ఈ శాఖలే సమకూరుస్తాయి.

—NVKR Advtg.

గంటల పంచాంగం

వికారినామ సం॥ వైశాఖ శు॥ ప్రథమ 1959 సం॥ మే 8 శుక్రవారం శు॥ ప్రథమ రా 4-18 భరణి 8-14 వర్జ్యం 22-18 ల 24-2 కు.

శు॥ ద్వితీయ మే 9 శనివారం శు॥ ద్వితీయ పూర్తి కృత్తిక 11-44 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరుదేయని యుసరింపిని
పరవర యుత్సియము తన మనంబున కగు ఆ
పౌ ంబలు నని నీయకుమీ!
పరాయణము పరమదర పథముల కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ వైశాఖ శు॥ ప్రథమ

శుక్రవారం

ప్రభుత్వ చర్యలు

దేశంలో ఆహారసమస్య గత ఏడాదిన్నరలో పరిణమించినంత క్లిష్టంగా మరెన్నడూ పరిణమించలేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడున్నంత విపరీతంగా ఆహారధాన్యాల ధరలు ఇదివరకెప్పుడూ లేవు. ఏవేవో చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించడమేగాని, ధరలు ఏమాత్రం అదుపులోకి రావడం లేదు. అధికారంలో వున్నవారు ఈ పెరుగుదలకు రకరకాల కారణాలను వల్లెవేస్తున్నారు. ఒకరు అసలు ఈ ఏడాదికి పంటే తక్కువ కాబట్టి ధరలు పెరిగినవంటే, ఒక రాష్ట్రం మరొక రాష్ట్రంలో యథేచ్ఛగా సాగిస్తున్న ధాన్యం కొనుగోలు వల్లనే ఈ వైపరీత్యం ఏర్పడుతున్నదని మరొకరంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ కారణాలతో నిమిత్తం లేని ప్రజాబాహుళ్యం అధిక ధరలు భరించలేక నానావస్థలకూ గురికావలసి వస్తున్నది. ధాన్యం ధరలను తక్షణమే అరికట్టడంలో మొత్తంమీద కేంద్రప్రభుత్వం తన అశక్తతను వ్యక్తం చేస్తున్నదేమోననే భావించవలసి వస్తున్నది. కేంద్రం ఆలోచనలన్నీ ఎప్పటికో ఫలితాలనిచ్చే దీర్ఘకాల ఉపయోగాల ధోరణిలో మాత్రమే వుంటున్నవి. వీటివల్ల ప్రజలకు కలిగే తక్షణప్రయోజనాలు శూన్యం.

ఆంధ్రప్రదేశ్ ధాన్యోత్పత్తిలో మిగులురాష్ట్రం. కొత్త ధాన్యం చేతికి అందక, 'పాత ధాన్యం అయిపోవచ్చిన మధ్యకాలంలో ఆహారధాన్యాల ధరలు స్వల్పంగా పెరగడం కొంతవరకు రివాజుగా వస్తున్న విషయమే. కొత్త ధాన్యం ఇల్లు చేరిన తరుణంలో కూడా ధరలు తాగస్థాయిని అందుకోనడం రాష్ట్రప్రభుత్వానికి కూడా విడ్డూరంగా వేళనుపిస్తున్నది. పంట చేతికి వచ్చినప్పుడైనా ధరలు తగ్గకపోతేవా అని పెట్టుకున్న ఆశ నిరాశగా మారిపోవడంవల్ల ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం కొన్ని కట్టి చర్యలు తీసుకోవలిచింది. రాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతులను పూర్తిగా నిషేధించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. వైనేసన్నదారులవద్ద బియ్యం కొనకుండా నిలువచేయడానికి కూడా నిర్ణయించింది. మిల్లు యజమానులు లక్షటన్నుల ధాన్యం ఇవ్వడానికి సమ్మతించినట్లు ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ లక్షటన్నుల ధాన్యం జంట నగరాలోనూ, విజయవాడ, విశాఖపట్నం మొదలైన పారిశ్రామిక ప్రాంతాలలోనూ చౌకదుకాణాల ద్వారా ప్రజలకు తక్షణమేనన్నయి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. చౌకధాన్యందుకాణాలు విరివిగా ఏర్పడి సామర్థ్యంతో పనిచేస్తే ప్రభుత్వం చేస్తున్న ఈ కొత్త ఏర్పాట్లు ఫలించే అవకాశం వుంటుంది. కేవలం పారిశ్రామిక ప్రాంతాలకే వీటిని పరిమితం చేయక, డెల్టాప్రాంతం గాని గ్రామసీమ తక్షణ అవసరాలను కూడా గమనించవలసి వుంటుంది. ప్రభుత్వం ఇందుకు తగిన శ్రద్ధ వహిస్తుందనే ఆశిస్తున్నాము.

శాసనసభ్యుల జీతం హెచ్చింపు

బొంబాయిప్రభుత్వ సంకల్పం

బొంబాయి, మే 6: శాసనసభ్యుల జీతాన్ని నెలకు రూ 150 ల నుంచి రూ 250 లకు పెంచటానికి బొంబాయి ప్రభుత్వం సంకల్పించింది.

ఇందుకు సంబంధించిన ఒక బిల్లు గెజెట్ లో ప్రచురింపబడింది. జూలై మాసాంతంలో ప్రారంభం కానున్న శాసనసభల సమావేశంలో ఈ బిల్లు చర్చకు వస్తుందని అనుకుంటున్నారు.

అల్జీరియానుంచి ప్రజల వలస

టునీసియా ప్రభుత్వ ప్రకటన

టూనిస్, మే 6: అల్జీరియానుంచి ఏప్రిల్ 29 మే 5 తేదీలమధ్య 11 మంది టునీషియా వచ్చారనీ, ఈ వచ్చినవారు ముఖ్యంగా వృద్ధులూ, స్త్రీలూ, బాలకులూ ననీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వోద్యోగులు వీరికి ఆధారవు చూపిస్తున్నారని కూడా ఈ ప్రకటనలోవుంది. సోమవారం రాత్రి అల్జీరియాలోని ఫ్రెంచి సైనికులు టునీసియాకు చెందిన ఒక పరిమాన్దు గ్రామంపైకి తుపాకులు పేల్చారనీ, ఒక స్కూలుకు నష్టం వాటిల్లిందనీ కూడా ఈ ప్రకటనలోవుంది.

బ్రిటిష్ అణుశాస్త్రజ్ఞుడు డాక్టర్ గ్రోవ్ రాక

బొంబాయి, మే 6: ప్రముఖ బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డా. డబ్ల్యు. యు. పి. గ్రోవ్, భారత అణుశక్తి సంఘం ఆహ్వానంపై నేడిక్కడికి వచ్చారు. వీరు భారతదేశంలో అయిదు రోజులుంటారు.

అమెరికా సంబద్ధగల బ్రిటిష్ రేడియో రసాయనిక కేంద్రానికి వీరు అధ్యక్షులు.

భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ హోమీ. జే. బాబా, తదితర అణుశాస్త్రజ్ఞులతో వీరుచర్చలు జరుపుతారు.

రోమ్, మే 6: అమెరికా సైన్యం తాలూకు పెద్ద ఉద్యోగస్తులు, సేనానులు, ఫార్మోజాకు బయలుదేరి వస్తున్నట్లు ప్రకటనలు వెలువడ్డాయి. సైనాతన బలాలను ఈ సమీపంలో పెంచుతోంది, గాబట్టి, అందుకు తగిన ప్రతిక్రియలను జరిపించడానికి వీగు వస్తున్నట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.

దక్షిణాఫ్రికా భారత్ సంబంధ బాంధవ్యాలు

నేటాల్ శాసనసభలో ప్రశ్నలకు ప్రధాని హెండ్రిక్ జవాబు

కేప్‌టౌన్, మే 5: సాధ్యమయిన చోటనల్లా సత్సంబంధాలు కలిగివుండటమే దక్షిణాఫ్రికా కోరిక అనీ, అయితే కొన్ని ప్రాథమిక సిద్ధాంతాలను వదులుకోజాలమనీ దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెండ్రిక్ వెర్వోయెర్డ్ నేటాల్ శాసనసభలో అన్నారు.

ప్రతిపక్షనేత నాయకుడు శ్రీడగ్లస్ మిచ్చెల్ దక్షిణాఫ్రికా భారతదేశాల సంబంధబాంధవ్యాలు గురించి ఏమైనా ప్రకటనచేస్తారా అని ప్రశ్నించగా, ప్రధాని యీ సమాధానం చెప్పారు.

ఈ రెండుదేశాల సంబంధబాంధవ్యాలకు విఘాతం ఏర్పడటం శోచనీయమనీ, నేడుకాకపోతే రేపయినా ఈసభలోని అన్నివర్గాలూ కూడా ఈ రెండుదేశాల మధ్యా దౌత్య సంబంధ బాంధవ్యాలు తిరిగి ఏర్పడటం దక్షిణాఫ్రికాకే కాక, కామన్వెల్త్ అంతటికీ కూడా మంచిదనే విషయం గ్రహించుతారని తమ ఆశ అనీ శ్రీ మిచ్చెల్ అన్నారు.

1956 లో దక్షిణాఫ్రికా ప్రభుత్వం భారతదేశంతో ఏదో ఒక ఒప్పందానికి రావటానికి ప్రయత్నించిందనీ, టెలిగ్రాముల ద్వారా ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్న సమయంలో భారతప్రధాని శ్రీ నెహ్రూ దక్షిణాఫ్రికాను తీవ్రంగా విమర్శించారనీ, అందువల్ల ఆప్రయత్నం విఫలమయిందనీ, ఆ దరిమిలాను కూడా అటువంటి విమర్శలువచ్చాయనీ, అందుచేత, భారతదేశం సమర్థించే ఏ తీర్మానాలనుగానీ యీ ప్రభుత్వం బహు జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం ఏర్పడిందనీ, సమితి సర్వప్రతినిధిసభి గత సమావేశంలో ఈ విషయమై ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ చేసిన తీర్మానం నిన్ననో నేడోనో అందిందనీ ప్రధాని సమాధానంగా చెప్పారు.

రాధాకృష్ణన్‌కు ఆహ్వానం

నేటాల్‌లోని భారతీయులు వచ్చేయేడాది తాము జరుపుకొనే శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించేందుకు భారతదేశ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌ను ఆహ్వానించినట్లున్నూ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం పదార్థవం చూపితే నేనే తాము ఇక్కడికి రాగలరని వారు అన్నట్లున్నూ పత్రికలు ప్రకటించాయనీ, ఈ విషయంలో ప్రధాని అభిప్రాయం ఏమిటనీ శ్రీ మిచ్చెల్ ఇంటర్పెల్లేషన్ వేశారు.

ఈ సంగతి తమకూ పత్రికా వార్తలవల్లనే తెలిసిందనీ, ఇటువంటి సంగతి ప్రభుత్వానికి పత్రికా వార్తల్యారా తెలియటం చాలా అనుచితమనీ, అయితే, వారి రాకవల్ల ఉభయదేశాల సంబంధ బాంధవ్యాలు మెరుగయే అవకాశం వుంటేటట్లయితే ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి శీఘ్రంగా ఆలోచిస్తుందనీ, ఏ మయినప్పటికీ ప్రభుత్వానికి ఈ విషయం సక్రమంగా తెలియపరచబడినప్పుడే తాము ఈ విషయమై ఆలోచించగలరనీ ప్రధాని సమాధానం చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ప్రాచ్య విద్యాపరీక్షల ఫలితాలు

వాల్తేరు, మే 4: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 1959 మార్చి-ఏప్రిల్ లో ప్రాచ్య విద్యా పరీక్షలలో ఈకింది విద్యార్థులు కృతార్థులైనారు.

విద్యా ప్రవీణ ప్రిలిమినరీ: 47 109 110 175 176 177 293 294.

విద్యా ప్రవీణ ప్రిలిమినరీ ఫైనల్:

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

2 వ తరగతి: 295.

3 వ తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

విద్యా ప్రవీణ ఫైనల్

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

2 వ తరగతి: 4-ఎ 111.

3 వ తరగతి: 2 3 4 147 148 178 179 180 344 345 346.

భాషా ప్రవీణ ప్రిలిమినరీ

మొత్తం పరీక్ష: 9 10 16 16-ఎ 48 49 50 51 52 53 55 113 114 149 150 152 153 154 155 156 157 182 183 184 186 187 188 189 192 194 195 196 199 201 254 255 257 262 263 298 302 347 349 350 351 352 353 356 358 360.

తెలుగులో కృతార్థులు: 5 12 14 151 159 160 161 268 261 264 265 305 354 355 359.

హిందీలో కృతార్థులు: ఎవరూ కృతార్థులు కాలేదు.

సంస్కృతంలో కృతార్థులు: 11 13 57 59 61 63 64 65 112 115 116 117 120 121 181 185 190 191 193 197 198 202 256 267 300 348 361 362 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

భాషా ప్రవీణ ప్రిలిమినరీ ఫైనల్

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

మూడవ తరగతి: 364.

భాషా ప్రవీణ ఫైనల్

మొదటి తరగతి: 208.

రెండవ తరగతి: 22 24 68 69 215 216 308 309.

మూడవ తరగతి: 19 20 28 25 27 28 28-ఎ 67 71 72 122 టు 127 168 205 206 207 211 టు 214 217 219 268 టు 276 366 369.

తెలుగులో కృతార్థులు: 128 204 209 210 222 277 311 370.

సంస్కృతంలో కృతార్థులు: 21 26 70 78 221 224 225 226 313 365 367 368.

66 నంబరు ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

భాషా ప్రవీణతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు:

29 టు 32 34 టు 46 75 టు 78 80 82 84 86 టు 89 93 94 96 99 100 101 108 107 130 131 133 135 138 139 140 142 144 145 146 164 165 166 168 169 171 174 227 229 231 టు 235 240 243 245 247 278 టు 282 284 286 288 289 289-ఎ 290 291 315 టు 319 324 326 332 375 377 378 379 381 381-ఎ 383.

384 నంబరు ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ప్రాచ్య విద్యాతరగతిలో ప్రశంసనీయ కృషి.

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

మూడవ తరగతి: 108.

ఎమ్. డి. డిగ్రీ పరీక్షల ఫలితాలు

4 వ బ్రాంచి ఫార్మకోలాజీ-థెరాప్యుటిక్స్: 581.

లరింగాలజీ-ఆటోలజీలో డిప్లమా పరీక్ష: 651. 651.

నేత్రవైద్యంలో డిప్లమా పరీక్ష: 652.

జోర్డాన్‌లో కొత్తప్రభుత్వం

హజ్జా మజాలీ ప్రధానమంత్రి

అమ్మాన్, మే 6: శ్రీ హజ్జా మజాలీ ప్రధానమంత్రిగా జోర్డాన్‌లో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది.

ఆరోగ్య కారణాలవల్ల శ్రీ సమీర్ రిఫాయ్ రాజీనామా చేశారు. ఆయన మంత్రివర్గం గూడా రాజీనామా ఇచ్చివేసింది. అప్పుడు ఈ కొత్త ప్రభుత్వం ఏర్పడింది.

ఇప్పుడు శ్రీ మజాలీయే ప్రధాన మంత్రిగాను విదేశాంగ మంత్రిగాను వుంటారు.

"స్పార్క్" వ్యోమాస్త్రం

జయప్రదంగా ప్రయోగం

కేప్ కానవరాల్, మే 6: అమెరికా వదిలిన "స్పార్క్" వ్యోమాస్త్రం గంటకు 600 మైళ్ళ చొప్పున పోతూ, రెండేల పై చిలుకు మైళ్ళదూరంలో వున్న ఆకాశస్థలి దీవుల్లో పడింది. ఇట్లా ఇంతదూరం జయప్రదంగా బిల్లి ప్రయోగ రీత్యా కృతార్థం అయిన అమెరికన్ వ్యోమాస్త్రాలలో ఇది మొదటిది. దీని హైడ్రోజన్ బాంబుతో గూడా జయప్రదంగా ప్రయోగించవచ్చునని ఇందువల్ల తేలింది.

శ్రీ జె. వి. నరసింగరావు కార్యక్రమం

హైదరాబాదు, మే 6: నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 7 వ తేదీన నిజాం పేటలో ప్రాథమిక పాఠశాల భవనమునకు, విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరుపుతారు. రాత్రికి నిజాం సాగర్ చేరుకుంటారు. 8 వ తేదీన బర్లి బర్లి నిర్మాణాలలో పూర్వ విస్తరణ పనులను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మునకు కదంచెరి మస్కాపూరి లో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరుపుతారు. రాత్రికి కదం చేరుతారు.

మే 9 వ తేదీన కరెక్టరు, జిల్లా వ్యవసాయ ఉద్యోగి, స్పెషల్ ఛీఫ్ ఇంజనీరు, రివిన్యూబోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రాజులతో కదం ప్రాజక్టు ఆయకట్టు సమస్యలను చర్చించి ఆ సాయంత్రం యమపురం గ్రామం వెడతారు.

నాగవిద్రోహులతో లండన్ పత్రిక విలేఖరి రహస్య గోష్ఠి

తోడ్పడిన టీ ఎస్టేటు ఉద్యోగులపై చర్యకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 6: లండన్ 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' పత్రిక ప్రతినిధి నాగ విద్రోహులను రహస్యంగా కలుసుకొని మాట్లాడటానికి తోడ్పడిన ముగ్గురు వ్యక్తులపై తగు చర్య తీసుకోవటానికి ప్రభుత్వం ఉద్దేశించిందని శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు నేడు రాజ్యసభలో తెలిపారు.

తన ప్రతినిధి శ్రీ డోనాల్డ్ జైజ్ 'అస్సాం అడవులలోని గెరిల్లా కాపలా వాళ్ళను కనుగొనగించి, తలలు తీసే నాగజాతి రక్షణ్య నాయకులను కలుసుకో గలిగా'డని ఆ పత్రిక ప్రచురించిన సమాచారాన్ని డాక్టర్ జడ్. ఎ. అహ్మద్ శ్రీమతి మీనన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఆయన అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆమె ఈ దిగు వివరాలు తెలిపారు: శ్రీ జైజ్ జనవరి 20-న నాగజాతి నివసించే కొండ ప్రాంతం సరిహద్దునగల కళోని భారీ టీ ఎస్టేటు సమీపంలోని అడవిలో నాగ విద్రోహులను కొందరిని కలుసుకొన్నట్లు ఇంతవరకూ జరిగిన దర్యాప్తువల్ల తేలింది. ఆ ఎస్టేటులో పనిచేసే ఇద్దరు జూనియర్ ఆఫీసర్లూ, హిందిభా ఎస్టేటుకు చెందిన ఒక ఆఫీసరూ ఇందులో అతనికి తోడ్పడినారు.

అప్పుడు కళోనిభారీ ఎస్టేటులో పనిచేస్తున్న ఒక నాగజాతి విద్యార్థి ద్వారా వారి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ముగ్గురి పైనా తగు చర్య తీసుకోవటానికి ప్రభుత్వం ఉద్దేశించింది.

బందిపోట్లు

చెదురుపాటుగా తిరిగి ప్రారంభం

బోర్‌హాట్, మే 6: నాగవిద్రోహులు బందిపోటు చర్యలరూపంలో మళ్ళీ దాడులు సాగిస్తున్నట్లు అధికారవార్తలనుబట్టి తెలియ వచ్చింది. నాగకొండల్లోని దక్షిణ సరిహద్దు ప్రాంతంలో వీరీదర్యలకు ఉపక్రమించారు.

ఏప్రిల్ 28 న వీరు పట్టపగలు తిఖోంగ్ జీవద్దగల మారిగూనీ పైవుడ్ ఫ్యాక్టరీమీద దాడిచేసి సుమారు మూడువేల రూపాయల విలువగల ఆహారపదార్థాలు వస్త్రాలను ఎత్తుకొని పోయారు.

ఈ సామగ్రిని మోసుకొని పోవటానికి అయిదుగురు కూలీలనుగూడా వీరు బలవంతంగా లాక్కొనిపోయారు. అయితే యీ కూలీలను తరువాత విడిచిపెట్టారు.

ఆంధ్రప్రభ, ఎక్స్‌ప్రెస్ పత్రికల ప్రచురణ

రిట్ దరఖాస్తుపై కార్మిక న్యాయస్థానం విచారణ నిలుపుదల

మద్రాసు, మే 6: ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను ఆంధ్రప్రభ ప్రయివేటులిమిటెడ్ వారికి ట్రాన్స్‌ఫరు చేయటం సబబో కాదో తేల్చవలసిందని మద్రాసు ప్రభుత్వం కార్మిక న్యాయస్థానానికి పంపిన పుత్తర్వు ప్రకారం జరుగుతున్న విచారణను నిలుపచేయించవలసిందని ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్ కార్మికులసమ్మెకు, యజమానుల లాకౌటు న్యాయమో అన్యాయమో తేల్చవలసిందనీ కోరినమీదట ఈ కార్మిక న్యాయస్థానం జరుపుతున్న విచారణను నిలుపుదల చేయించవలసిందిగా కోరుతూ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ప్రైవేటులిమిటెడ్ యజమాని వర్గము తరపున శ్రీ రామనాథ్‌గోయంకా వేసుకున్న రిట్‌ను మద్రాస్ హైకోర్టు విశేషన్ న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్ దఖలు పరచుకున్నారు.

అంతేగాక అర్జీదారుడు కోరినట్లు కార్మిక న్యాయస్థానంలో విచారణను తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ పుత్తర్వు జారీచేశారు. విచారణను మే 12 కు వాయిదావేశారు.

శ్రీ గోయంకా తమ ఈ దరఖాస్తులో (1) కార్మిక న్యాయస్థానం, మద్రాసు (2) మద్రాసు ప్రభుత్వం (3) ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్ కార్మికులు సిబ్బంది (4) ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు పత్రికా రచయితల తరపున మద్రాసు పత్రికా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిని ప్రతివాదులుగా చేర్చారు.

అఫిడవిట్ లో శ్రీ గోయంకా ఇల్లా విన్నవించుకున్నారు: "1959 ఏప్రిల్ 28 రాత్రిలో మా వ్యాపారమును మూసివేసుకున్నాం. ఇక ఈ వ్యాపారం ప్రారంభించాలనే ఉద్దేశ్యం మాకు లేదు. ఈ విధంగా 1959 ఏప్రిల్ 29: తేదీన హిందూపత్రికలో ప్రకటించి కూడా వున్నాం. అంతేగాక మా కంపెనీ యజమానులు యంత్రాలు మొదలైన వాటిని బాలాపూరకు ఆంధ్రప్రభ ప్రచురణ లిమిటెడ్‌కు రు 5,25,000 లకు అమ్మటానికి ఏర్పాటు చేసుకున్నారు. ఆంధ్రప్రభ ప్రచురణ లిమిటెడ్ వారు ఇందుకు మిందుమలే అప్పుడే 3 లక్షల రూపాయల బజాజాకూడా చెక్కుద్వారా ఇచ్చివున్నారు. దానిని మేము అమ్మాడు యునైటెడ్ కమర్షియల్ బ్యాంకులిమిటెడ్ మద్రాసులో ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు కాతాకు జమచేసి కూడా వున్నాం. ఈ బ్యాంకులోనే ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్ వారితో చేసుకున్న ఏర్పాటు ప్రకారం ఈ యంత్రాలను కురువపెట్టి వున్నాం. ఇది కుదిరిన మూడు గోజుల్లోగా యంత్రాలను ఆకంపెనీవారికి అప్పగించవలసి వుంది. అట్లాగే అప్పగించివేశాము. ఇప్పుడు ఆ యంత్రములన్నీ వారి హక్కు భుక్తములలో వున్నవి.

ఈవిధంగా మద్రాసు మా వ్యాపారం సమాప్తమై పోయింది. వ్యాపారాన్ని మూసివేశాం ఇటువంటి సందర్భాలలో కార్మిక తగాదాలంటూ వుండవని మద్రాసు హైకోర్టువారు, సుప్రీంకోర్టు వారు కూడా తీర్పులు ఇచ్చివున్నారు. యిందువలన మా ఈ మూసివేత నుగురించి ఎటువంటి తగాదాయున్నువుండేందుకు వీలులేదు. ఈ విషయాన్ని మద్రాసు ప్రభుత్వంవారి దివ్య సముఖమునకు వారి లేబరుకమిషనర్ వారి పర్సనల్ అసిస్టెంటుద్వారా తెచ్చేవున్నాము గనుక తమకు ఈ విషయం తెలియదనీ, ప్రభుత్వంవారు అభూహాపడే అవకాశం లేదు. ఈ కారణంవల్ల ఈ మూసివేత విషయంలో కార్మిక వివాదాలచట్టంకింద చర్యలు నడిపించేందుకుగాని, ఈ మూసివేతను గురించి ఎటువంటి తగాదాను లేవదీసేందుకుగాని మదరాసు ప్రభుత్వంవారికి అధికారం లేదు.

ఈ వ్యవహారం ఇట్లావుండగా మదరాసు ప్రభుత్వంవారు ఇక్కడ ఏదో ఒక లాకౌటుమాత్రమే వున్నట్లు భావించి జి. ఒ. ద్వారా కార్మిక న్యాయస్థానంలో ఈ లాకౌటు న్యాయమో అన్యాయమో తేల్చవలసిందిగా ఆదేశించివున్నారు. ప్రభుత్వంవారు తమకు శాసనంక్రిందలేని అధికారాన్ని ఈవిధంగా వినియోగించటం సక్రమప్రవర్తన అనిపించుకోదు."

ఆంధ్రప్రభ, ఆంధ్ర సచిత్ర వారపత్రికల ట్రాన్స్‌ఫరుగురించి శ్రీ గోయంకా దరఖాస్తులో ఇల్లా చెప్పుకున్నారు: "ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక తాలూకు యంత్రసామాగ్రినంతా ఆంధ్రప్రభ ప్రచురణ లిమిటెడ్‌కువప్పగించి వేయబడింది. మదరాసునుంచివెలువడేమాకంపెనీతాలూకు దిన పత్రికలు, వార పత్రికల ప్రింటరు, పబ్లిషర్ 1867 సంలోని పత్రికల చట్టంక్రింద డిక్లరేషన్‌ను రద్దుచేసుకోవటానికి వీలుగా చేయవలసిన పనులన్నీ పూర్తి అవుతున్నాయి. రాజ్యాంగంలోని 19 (జి) అధికరణం ప్రకారం యజమానికి ఆస్తులు వుంచుకు నేహక్కు అమ్ముకునే హక్కు వున్నాయి. ఇటువంటి ట్రాన్స్‌ఫరులు జరిగినప్పుడు కార్మికులకు వుండే హక్కు లేమిటో కార్మిక వివాదాల చట్టం 25 (ఎఫ్) (ఎఫ్) క్లాజులో వివరింపబడివున్నాయి. ఆ హక్కులను మేము భిద్రంగా పాటిస్తూనే వున్నాము. కార్మిక వివాదాల చట్టంలో వ్యాపారాన్ని ట్రాన్స్‌ఫరుచేయరాదనే నిషేధం ఎక్కడాలేదు. దాన్ని గురించి ఏమైనా వుంటే అది 25 (ఎఫ్) (ఎఫ్) క్లాజులో వుంది. ఇక్కడ పనిచేస్తూ ఇప్పుడు ఆంధ్రప్రభ ప్రచురణ లిమిటెడ్‌లో పనిచేయటానికి అంగీకరించిన వారందరికీ ఈ క్లాజు ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించటానికి సిద్ధంగానే వున్నాం.

ఈ రెండు విషయాలను కార్మిక న్యాయస్థానం దగ్గరకు పంపించటం అక్రమంగా వుంది. అల్లా పంపించే అధికారంచట్టంలో ఎక్కడాప్రభుత్వానికి లేదు. కార్మిక న్యాయస్థానానికి ఈ అంశాలను పంపించి మద్రాసు ప్రభుత్వం తనకున్న అధికారాలమీద విరుగుడు నన్నది. కార్మికన్యాయస్థానం వారు కూడా ఈ విషయంలో వ్యవహారంచేశారు. నోటీసులు జారీచేసి 26 తేదీకి విచారణవాయిదా వేశారు. కార్మికులు కూడా విచారణపూర్తి అయ్యేలోపు తాత్కాలిక సహాయం కోసం దరఖాస్తుపెట్టారు. మే 18 వ విచారణచేస్తామని కార్మిక న్యాయస్థానం అన్నారు. వీటిని విచారించే అధికారం కార్మిక న్యాయస్థానానికి లేదు. అందువలన ఈవిచారణను ఆపివేసి హైకోర్టు పుత్తర్వులు దయచేయించవలసివుంటుంది.

ట్రిబ్యూనల్‌కు పనివారి దరఖాస్తు

మద్రాసు, మే 6: ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు (ప్రచురణ) లిమిటెడ్ ఉద్యోగులు కార్మికుల పక్షాన కొంత తాత్కాలిక సహాయం అర్థిస్తూ ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ శ్రీ కె. రామస్వామి గౌండర్‌కు అర్జీలు దాఖలైనాయి.

యథాపూర్వం సంస్థను కొనసాగించజేయాలనీ లేదా ఆస్తిని అన్యాక్రాంతం చేయకుండా యజమానులను నిరోధించాలనీ అర్జీదార్లు ట్రిబ్యూనల్‌ను కోరారు.

తాముకోరిన తాత్కాలిక పుత్తర్వులను జారీచేయని ఎడల ఉత్తరోత్తర ట్రిబ్యూనల్ ఇచ్చే తీర్పు నిష్ప్రయోజనం కావచ్చని అర్జీదారుల న్యాయవాది శ్రీ కె. వి. శంకరన్ చెప్పారు. యజమానుల తరపు న్యాయవాదులు శ్రీ వి. త్యాగరాజన్, శ్రీ యం. ఆర్. నారాయణస్వామి ప్రతివాదం దాఖలు చేయటానికి వ్యవధి కోరారు.

అర్జీలపై విచారణను ట్రిబ్యూనల్ మే 18 వ తేదీకి వాయిదా వేశారు. విచారణ సేలంలో జరుగుతుంది.

నీగ్రో బాలికను చెరిచిన నేరం

నలుగురు తెల్లజాతి యువకులకు మరణశిక్ష

తెల్లహాస్సీ (ఫ్లారిడా), మే 6: నీగ్రో బాలికను చెరిచిన నేరానికి నలుగురు తెల్లజాతి యువకులకు మరణశిక్ష విధించబడింది.

ఈ యువకులు రోజాలక్రితం ఈ బాలికను సమీపంలోని అడవిలోకి ఎత్తుకుపోయి, తుపాకితో కాల్చి చంపుతామని బెదిరించి బలాత్కరించారని అభియోగం.

ఈ అభియోగం సందర్భంలో జరిగినంత త్వరగా మరెప్పుడూ విచారణ జరగలేదు. జూరీ సభ్యులంతా తెల్లవారే. జాతి, వర్ణ, మత ప్రమేయం పెట్టుకోకుండా వ్యవహరించవలసిందని న్యాయమూర్తి జూరర్లను కోరాడు.

ఫ్లారిడాలో నిగ్రోలపై అఘాయిత్యం జరిపినందుకు మరణశిక్ష పొందిన తెల్లవారు ఇంతవరకూ లేరు.

అంతర్జాతీయ అణు సంస్థకు రష్యా విరాళం

మాస్కో, మే 6: అంతర్జాతీయ సంస్థనిధికి రష్యా రెండులక్షల రూబుల్స్ ఇవ్వటానికి నిశ్చయించింది.

అణుశక్తిని ప్రజాహిత కార్యాలకు వినియోగించే జిజ్ఞాసలు, అందుకు అవసరమైన పదార్థాలనూ, పరికరాలనూ కొనుక్కోవటానికి ఈ నిధి ఉపయోగపడుతుంది.

ప్రజాహిత కార్యాలకు వినియోగించేందుకు అణుశక్తిని ఉత్పత్తిచేసే ప్రయత్నాలకు తోడ్పడటానికి ఈ సంస్థ సమితి ఆధ్వర్యాన విశ్వసమితి సంగతి తెలిసిందే. దీని ప్రధాన కార్యాలయం వియన్నాలో వుంది.

వాషింగ్టన్, మే 6: సర్ విన్‌స్టన్ చర్చిల్, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌లు నేడు వాల్టర్ రీడ్ ఆస్పత్రికెళ్లి, శ్రీ డుల్లెస్‌ను, జనరల్ జాన్ సి. మార్షల్‌ను పరామర్శించారు.

పోలీసు పటేల్ 'వతన్'లో వాటా ఉద్యోగం కాదా?

రిట్ దరఖాస్తుపై కన్‌కాల జాన్పెంచాయతీ ఎన్నిక నిలుపుదల

హైదరాబాదు, మే 6: హైదరాబాదుజిల్లా పరిగితాలూకా కన్‌కాల జాన్పెంచాయతీకి జరుగనున్న ఉపఎన్నికను నిలుపుదలచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నా॥ శ్రీ డి. మునికన్నయ్య పుత్తర్వు చేశారు. ఈ ఎన్నిక సందర్భమున పోలీసుపటేలు 'వతన్'లో వాటావున్న వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగి క్రింద జమకట్టి రిటర్నింగ్ ఆఫీసరు అభ్యర్థిత్వ ప్రశ్నాన్ని త్రోసివేశారు.

తనని ప్రభుత్వం నియమించి వుండకపోతేనే తాను ప్రభుత్వం వప్పగించిన విధులను వేనికీ నిర్వహించటంలేదనీ, తనని ప్రభుత్వ జీతం తీసుకునే ఉద్యోగిగ పరిగణించటానికి వీలులేదనికూడా విన్నవించుకున్నారు.

ప్రభుత్వం ఏప్రిల్ 6 తేదీన జారీచేసిన మెమోద్వారా ఇచ్చిన పుత్తర్వులు సక్రమంకాదనికూడా అర్జీదారుడు న్యాయస్థానానికి చెప్పుకున్నాడు. పోలీసుపటేలు 'వతన్'లో వాటా ప్రతిపలం లభించే ఉద్యోగ

అద్దెకు యిన్వాబుమను

తణుకు-తాడేపల్లిగూడెం మెయిన్ రోడ్డుకు చేరి (పైపిడ్రు మెయిలో) మన్న శ్రీ వెంకటరమణేశ్వర ఆయిలు మిల్లున్నూ, డికాక్షనరీలు, డికిండికోటరు, గంటకు 6 బస్తాలు పడే చేరీ ఆయిల్ ఎక్సు పెల్లర్సులో సహా అద్దెకుయివ్వబడును. వివరములకు: జీవన కొండ చిరి అన్నప్ప అంగడిబదిన్న తణుకువారితో సంప్రదించండి.

ప క టన

బందరు, నోబుల్ సెకండరీస్కూలింగు పాఠశాలలో 1959-'60 వ సం॥నకు ప్రవేశ దరఖాస్తులు 15-6-'59 వరకు స్వీకరించబడును. ప్రత్యేక దరఖాస్తు ఫారములకొరకు వ. పై. 50 లు మనియార్డరుచేసి, M. O. రసీదుతోను చిరునామా గల పోస్టుకవరును జతపర్చి దిగువఅడ్రసుకు పంపవలయును.

జి. ఏ ప్రకాశరావు.
హెడ్మాష్టరు.

దక్షిణ రైల్వే
నోటీసు

నెం. 1, 2 మద్రాసు - మంగళూరు మెయిలు నెం. 19, 20 మద్రాసు - కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లలో II, III వ తరగతి ప్రయాణీకులకు టిక్కెట్లు యిచ్చు పద్ధతి:

1959 మే నెల 10 వ తేదీనుండి నెం. 1, 2 మద్రాసు - మంగళూరు మెయిలుబండ్లు నెం. 19, 20 మద్రాసు-కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లలోను, ప్రయాణము చేయుటకు వీలుగా మద్రాసు-జాలార్పేట సెక్షన్‌లో రాణిపేట (కాంచీతోసహా) చేరిన సెక్షన్‌లో ఏ రెండు స్టేషనులమధ్యగాని ప్రయాణీకులకు టిక్కెట్లు యివ్వబడవు. మరియు ప్రయాణీకులు లోకల్ బుకింగులోయీ రైళ్లలో పోవుటకు వీలులేదు. ఇంతేగాక మద్రాసు సెంట్రల్, అర్కోణం, వాలాజారోడ్, కాట్పాడి మార్గములనుండా జాలార్పేటవరకు (జాలార్పేటకు కూడా) వెళ్లవలసిన ప్రయాణీకులను కూడా యీ రైళ్లలో ప్రయాణము చేయనీయరు.

ఈ నిషేధము III వ తరగతి సీజన్ టిక్కెట్లు గలవారికికూడా వర్తించును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
4-5-59 మద్రాసు-3.

గుంటూరులో బ్రాంచి

మీరు చేయించిన వైద్యము కొరకు. ఉత్తరు నిర్దిష్టము చికిత్సనే, మేహము, ఉబ్బసము, కడుపునొప్పులకు - ఆస్పత్రి.

పాత ఉబ్బసము, దగ్గు; కడుపులో పుండ్లతోసహా నొప్పుల, పరిణామశూలల, 4 వారములలో; సుగుమేహ, అతిమూత్రి, సమస్త మేహములు తిప్పక నయమొనర్చబడును. డా॥ పి. భీమారావును 7-5-59నుండి 25-5-59 వరకు బ్రాంచి: ఉడిపి శ్రీకృష్ణభవన్, రైలుపేట, గుంటూరులో సంప్రదించండి.

H. O. సుల్తాన్‌బజారు, హైదరాబాదు.

టెండరు నోటీసు

ది 15-5-1959 తేది సాయంకాలము నం 4 ల వరకు తణుకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే యీదిగువ నుదహరించిన మెటీరియల్స్ సప్లయిచేయుటకు టెండర్లు తీసుకొనబడును. యితర వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ తాలూకు ట్రాక్టరు మరమ్మతు రు 20/-
2. పంచాయతీకి కావలసిన కంపర్వెన్సీ సామానులు. రు 20/-
3. ఫుడ్ ఎడల్ట్ రేషన్ సామానులు రు 10/-

పంచాయతీ ఆఫీసు
తణుకు.
2-5-1959.

ఎ. యల్. రాజు.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టెండరు నోటీసు

800 టన్నులకొల్చిన సున్నరపప్లయి చేయుటకు పిలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. స్పెసిఫికేషనుల వివరములు టెండరు పరతులు కావలసినవారు సెట్టు 1 కి రు 1. మనియార్డరుగా, పోస్టులు ఆర్డరుగా లేక రొఖముగా చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును. టెండర్లను పరతులుకలలో బడిపంపుము, ఎర్నెస్టు సొమ్ము క్రింద రు 1000 లను 20-5-59 తేదీన గాని లేక అంతకు ముందుగా గాని చెల్లించవలెను.

పర్చేస్ ఆఫీసరు,
సైజామ్ సుగరీ ఫ్యాక్టరీ లిమిటెడ్,
పోస్టుబాక్సు నెం. 117
అబిడ్ రోడ్, హైదరాబాద్.

సమిష్టి సేద్యాన్ని ప్రతిఘటిస్తూ ప్రజలలో ప్రచారోద్యమం

భారతీయ జనసంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్ణయం

గూడూరు, మే 8: సహకార వ్యవసాయ విధానానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సమీకరించాలని ఇక్కడ నిన్నా ఇవాళ్ళ జరిగిన భారతీయ జనసంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ మహాసభలలో తీర్మానించారు. రాష్ట్రమంతటి నుంచీ సుమారు 800 మంది ప్రతినిధులు వచ్చారు. గూడూరు చేరువలోని 150 గ్రామాలనుంచి రైతులూ, కార్మికులూ తిదితరులూ సభలకు వచ్చారు.

మైకా పారిశ్రామిక వేత్త శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షతన వహించిన ఈ సభలకు ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ జూలూరి యజ్ఞనారాయణ, ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ రాకూర్, శాసనమండలి సభ్యులు శ్రీ అవసరాల రామారావు, భారతీయ జనసంఘం సహాయకార్యదర్శి కర్ణాటక కేసరి శ్రీ జగన్నాథరావుజోషీ, కేరళ జనసంఘం కార్యదర్శి శ్రీ పరమేశ్వరన్ మొదలైన నాయకులు వచ్చారు.

2 వ తేదీన డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం ఊరేగింపు జరిగింది. ఈ సభలకోసం ప్రత్యేకంగా నిర్మించిన "ముఖర్జీనగర్ లో" శ్రీయజ్ఞనారాయణ పతాకోత్సవం జరిపారు.

రైతు మహాసభలో సహకార వ్యవసాయ విధానాన్నీ, నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలనూ శ్రీ జెజవాడ రామచంద్రారెడ్డి విమర్శించారు.

శ్రీయుతులు పి. వి. కృష్ణారెడ్డి, అవసరాల రామారావుగారలు సహకార వ్యవసాయ విధానాన్ని విమర్శించారు.

3 వ తేదీ జరిగిన సభలో టిబెట్ సమస్యపై కర్ణాటక కేసరి జగన్నాథరావుజోషీ ప్రసంగించారు. కమ్యూనిస్టు దేశాల ఒత్తిడికి భారతప్రభుత్వం లొంగరాదన్నారు. కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ విధానాలను కేరళ జనసంఘం కార్యదర్శి శ్రీ పరమేశ్వరన్ విమర్శించారు.

చిన్న నీటివనర్ల పథకాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వవలసినదిగా ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించవలసినదిగా కోరారు.

సహకార వ్యవసాయ విధానంవల్ల కలిగే కష్టనష్టాలను గ్రామాలలో విరివిగా ప్రచారం చేయవలసిందిగా రైతు మహాసభలో శ్రీ వి. వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

శ్రీ జెజవాడ రామచంద్రా రెడ్డి ఇలా అన్నారు: "ప్రభుత్వం చేసే శాసనాలు ప్రజలకు ప్రయోజనకరముగా వుండాలి. మరి ప్రభుత్వం ఇప్పుడు సంకల్పించిన సహకార వ్యవసాయ పథకం రైతుల జీవితాన్ని యదాయాదలు చేసేటట్టున్నది. ఇంత ప్రమాదము జరుగబోతూంటే రైతులు మాన్పూ ఊరుకోవడం మంచిదికాదు. ఈ పథకాన్ని ప్రభుత్వం విరమించేదాకా రైతులు ఆందోళన చెయ్యాలి."

ఆ తరువాత పార్లమెంటు సభ్యుడుగా స్వర్గీయ డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీతో తన స్నేహాన్ని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

సహకార వ్యవసాయ విధానము అమలులో లేకపోయినా, అమెరికా జపాన్ వంటి దేశాల్లో ఆహారధాన్యాలు ఎక్కువగా పండుతున్నవని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. సహకార వ్యవసాయ విధానం ప్రయోజనాలను తెలుసుకునేందుకు మన దేశమునుంచి విదేశాలకు వెళ్ళి వచ్చిన సంఘం పర్యటనలో తన అనుభవాలను శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. సహకార వ్యవసాయ విధానం అమలులోకి వస్తే రాగల చిక్కులను భారతీయ జనసంఘం సహాయకార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషీ వివరించారు. చెలలో సరిహద్దుల గట్లను తీసివేస్తే అయోమయస్థితి వస్తుందన్నారు. పైగా భూమిసారం కూడా క్షీణించిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. సహకార వ్యవసాయ విధానానికి ప్రత్యామ్నాయంగా భారతీయ జనసంఘం రూపొందించిన పథకాన్ని వివరించారు.

బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ జె. యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ కాంగ్రెసులోనుంచి బయటికి వచ్చిన వారందరూ జనసంఘంలో చేరి స్పష్టమైన ఆశయాలూ కార్యక్రమంతో పనిచెయ్యాలన్నారు. కాంగ్రెసు సంకల్పించిన సహకార వ్యవసాయ విధానంలోని లోపాలను వివరించారు. ఇటు పంటి పద్ధతిలో భూములపై యాజమాన్యం పట్టాను వ్యవసాయదారులు కోల్పోయి జానిసలు అవుతారన్నారు. యాజమాన్యం పట్టు పోయాక కిసాను భూమిని బానిసత్వాలనే శ్రద్ధాసక్తులు వ్యవసాయదారులకు ఉండవన్నారు. విదేశాలలోని అనుభవాన్ని విశదీకరించారు. కిసానుల పట్టాలను సుస్థిరంచేసి, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించి, భూములులేని పేదరైతులకు బంజరు భూములను న్యాయంగా పంచిపెట్టి పెట్టుబడులంటూ సహకార వ్యవసాయ విధానానికి ప్రత్యామ్నాయంగా భారతీయ జనసంఘం రూపొందించిన పథకంలోని అంశాలను శ్రీ యజ్ఞనారాయణ వివరించారు. జనసంఘాన్ని బలపరచవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గూడూరులో మైకాపరిశ్రమ స్థితిని అధ్యయనంచేయ్యవలసిందిగా జనసంఘం అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి వివరించారు. ఈ పరిశ్రమను జాతీయంచేస్తే వచ్చే కష్టనష్టాలను వివరించారు.

టూరిస్టు జయంత్యుత్సవాలు

మద్రాసు, మే 7: టూరిస్టు అకాడెమీ ఆధ్వర్యాన మే 8 వ తేదీనుండి 15 తేదీవరకు జయంత్యుత్సవాలు జరుగుతాయి.

ఈ సందర్భంలో ఆఖిలభారత సారస్వతగోష్ఠి, వైజ్ఞానికోత్సవాలను కూడా ఏర్పాటు చేశారు.

8 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు దక్షిణ భారతి హిందీ ప్రచారసభ వద్ద ప్రారంభోత్సవానికి శ్రీ కె. ఎస్. రామస్వామిశాస్త్రి అధ్యక్షతన వహిస్తారు. శ్రీ కె. పంతావం ప్రధాన అతిథిగా వుంటారు. శ్రీ వి. పి. వి. రాజన్, ప్రా॥ వి. వి. రోన్ పే ఉపన్యసిస్తారు.

అమృతాంజన్ లిమిటెడ్

పై కంపెనీ సభ్యుల వాటా మార్పుదల పుస్తకములు 29-5-59 నుండి 31-5-59 తేదీ వరకు రెండు రోజులు కలిసి, మూసియుంచబడునని యిందువెంట నోటీసు యివ్వడమైనది.

(బోర్డువారి ఆర్డరుతో)

ఆర్. ఎన్. బ్రదర్సుకుగాను
ఎస్. రాధాకృష్ణ
పార్టనర్.
మేనేజింగ్ ఏజెంట్సు

మద్రాసు-4.
5-5-59.

లైఫ్‌ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

యూనిట్: సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ పి.బి. 2211, 5/6, మౌంట్ రోడ్, మద్రాసు-2.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటి లిమిటెడ్, మద్రాసువారిచే శ్రీ గుంటూరు సుబ్బారావు మర్చెంటు, వేలాలవారి జీవితంపై జారీచేయబడిన నెం॥ 16849 పాలిసీపోయినదని నోటీసు వచ్చినందున, యీ నోటీసు ప్రకటింపబడిన నాలుగు వారాలలో గానీ పోయిన పాలిసీ తిరిగి దొరకనట్లయితే పాలిసీ జారీచేయబడును.

కే. బాలసుబ్రమణియం,
జోనల్ మేనేజరు, మద్రాసు. 7-5-59.

ఆంధ్ర మహిళాసభ నర్సింగ్ హోమ్ మద్రాసు-28

తెలుగులో కనీసము III ఫారము చదివియుంటూ 17 యేండ్లునిండి, 30 యేండ్లలోపు వయస్సుగల స్త్రీలు ఆక్సిలరీ-నర్సు-మిడ్ వైఫ్ కోర్సు భగువదలచిన యెడల, దరఖాస్తు చేయవచ్చును. అచ్చువేసిన దరఖాస్తు ఫారములు, "మెడికల్ సూపరింటెండెంటు, ఆంధ్ర మహిళా సభ నర్సింగు హోమ్, మద్రాసు-28" వారికి ఫారము 1 టికి రు. 1/- చొరతున ఎం. ఓ. ద్వారా చెల్లించి పొందవచ్చును. భర్తీచేసిన అచ్చు దరఖాస్తు ఫారములు అంగీకరించుటకు ఆఖరు తేది. 30-6-59.

ఏలూరు మునిసిపాలిటీ

ఒక స్పెషిస్టు (హైయ్యర్ గ్రేడ్) ఉద్యోగమునకు షెడ్యూల్డు కులముల అభ్యర్థులనుండి 20-5-59 తేదీ సా॥ 4 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు. 45-2-85 మరియు రు 10 స్పెషల్ జీతము. దరఖాస్తుదార్లు సవరింపబడిన జి. ఓ. నెం. 4448 L & M తే 29-10-55 దీ ప్రకారం యోగ్యతలు కలిగియుండవలెను. వయస్సు, అర్హతలు వగైరా వివరములు పూర్తిగా తెలుపుకొనవలెను.

ఏలూరు,
29-4-59
టి. సత్యనారాయణ,
మునిసిపల్ కమిషనరు.



తప్పకుండా మలేరియాగాని, జ్వరమైనా లేక సాధారణ జ్వరమైనగాని, మలేరియా మిక్స్చర్, జ్వరమును గుర్తించి యథాస్థితికి తెచ్చుటకు చాలా ఉపయుక్తమైనది. దీర్ఘ వ్యాధివల్ల సంభవించే ఆకలి మందము, గుల్మ వ్యాధులు కూడ, ఈ మిక్స్చర్‌ను కొంత వియమితకాలము వరకూ సేవించుచుండుటవల్ల నివారింపబడును.

జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్ గోకలె రోడ్, సౌత్. బొంబాయి-28.

Graphic 248

పంచదార ధరలు
—నోటీసు—

దక్షిణ ఇండియాలో గత రెండు మాసాలుగా పంచదార చిల్లర ధరలు పెరిగిపోవడం దక్షిణ ఇండియా పంచదార మిల్లుల సంఘంవారు, చాలా ఆదుర్దాతో గమనించుచున్నారు.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరురాష్ట్రాలు కలిగిన దక్షిణ ఇండియాలో పంచదార ఉత్పత్తి గత సాలుకంటే అధికంగానే వుంటూన్నది.

అందుచేత చిల్లర, టోకు వర్తకులు తగిన లాభం పొందుటకు తగిన అవకాశమిస్తూ, పై సంఘంవారు పంచదారను ధారాళముగా ఫ్యాక్టరీవద్ద లభించే ధరలకే విక్రయింప యేర్పాటుచేయుచున్నారు. కావున ఇది మొదలు పంచదార వాడకందార్లకు 1 పౌను పంచదార 52 నయాపైసలకు మించకుండను, లేక 3-1/8 పౌనులు గల వీసె పంచదార రు. 1-63 నయాపైసలకు లభించగలదు.

మోటారు బండ్ల పన్ను చెల్లింపు

గుడివాడలో కూడా దగా

హైదరాబాదు, మే 5:— మోటారుబండ్ల పన్ను కట్టడంలో గుంటూరులోనే గాక గుడివాడలోకూడా కొంత దగా జరిగినదని ప్రభుత్వానికి వార్త వచ్చింది. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ పన్ను వసూలు కట్టడి చేయడాన్నిగూర్చి ఆ శాఖ ఉద్యోగులతో ఇవ్వాళ సమాలోచనలు జరిపారు.

అమ్మకమునకు సిద్ధముగానున్నది.

సికింద్రాబాదు మంచి వ్యాపారస్థలములో నుండి బాగుగా నడుస్తున్న ఒక ప్రింటింగు ప్రెస్సు, 1 వార్ఫెడర్ 20" × 30" సైజు. (పవరుది) 2 ప్రెడిలు 10" × 15" సైజు (యిందువకటి పవరుది) 1 కటింగుమిషన్ 1 రూలింగుమిషన్. 1 పర్ఫొరేటింగు మిషన్ 6000 పౌండ్లు, తెలుగు, ఇంగ్లీషు, హిందీటైపులు (కేసులు స్టాండ్లతోసహా) ప్రెస్సుకు సంబంధించిన సమస్త సాధనసామగ్రి కలిగియున్నది. వివరములకు - బాక్సు నెం 1077, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ఈస్ట్రిన్ మిషింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

ప్లైయిట్స్ / మద్రాసు
టి.ఎస్.ఎస్. 'స్టేట్ ఆఫ్ మద్రాసు'

పై నౌక ప్రయాణీకులతో పోర్టు బ్లెయిర్ హోం, పినాంగ్ నుండి నాగపట్నంనకు 9-5-59 తేదీ ఉ॥ 6 గం॥ల కున్నూ, మద్రాసునకు 10-5-59 తేదీ ఉ॥ 7 గంటలకున్నూ చేరుతూనున్నది.

నౌక రేవు చేరగానే ప్రయాణీకులను వెంటనే క్రిందికి దింపుగురు. మద్రాసు ప్రయాణీకులు నార్తు క్వేలో దిగుగురు.

ఏజంట్లు:
కే. పి. వి. మేక్ మహమ్మద్
కాదర్ & కంపెనీ,
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోను నెం. 4972,



దృఢముగానూ, శాశ్వతముగానూ ఉండును.

పరీక్షా ఫలితాలు - మీ నిర్ణయం

మీ అబ్బాయి చదువును ఎ. ఎస్. మూర్తి, ఎం. ఏ. ప్రణాళిక విద్యాదర్శిని అనే పుస్తకం చదివి నిర్ణయించండి. అందులో 32 రకాల యింజనీరింగు చదువులు, 84 రకాల వృత్తి చదువులు, 20 రకాల డాక్టరు చదువులు, వీటికి హైస్కూళ్లు చదువునుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు, హైస్కూళ్లు చదువు అవగానే కాలేజి చదువు అవసరం లేకుండా ఎన్ని సంపాదనకు పనికివచ్చే ఎన్నో యితర చదువులు మన దేశంలోని రకరకాల కాలేజీలు, వాటి ఎడ్రస్సులు, వాటిలో చెప్పే చదువులు, వాటికి అయ్యే ఖర్చులు, విదేశ చదువుల వివరాలు, స్కూళ్లు ఫైనలు తిప్పినవారికి మంచి భవిష్యత్తునిచ్చే చదువులు, ఇలా పిల్లల చదువులకు సంబంధించిన అన్ని వివరాలు విద్యాదర్శినిలో ఉన్నాయి. చదువుకొనే పిల్లలున్న ప్రతివారికి యీ పుస్తకం చాలా అవసరం. 320 పేజీలు. వెల వి. పి. పోస్టు ఖర్చు రు. 5. ఇదీ క్రిందిచోటనే దొరుకును. మూర్తి & వినాయకం, 86, పిటర్సురోడ్డు, మద్రాసు-14 అనే అడ్రస్సుకు మీకుకూడా ఒక పుస్తకం వి. పి. పోసుద్వారా వెంటనే పంపించమని ఒకఉత్తరం వ్రాయండి.

SWAITIK

పెద్దాపురం మునిసిపాలిటీ

ఈ దిగువ రోడ్లకు నల్లకంకర వేసి తారువేయుటకుగాను పిలువేసిన టెండర్లు 9-5-59 తేదీ సా॥ 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు ఫారం షెడ్యూళ్లు మున్నగు వివరములు ఒక్కొక్క పనికి రూ. 3/-లు చెల్లించిపొందవచ్చును.

రోడ్లు పేరు	ఎస్టిమేటు	ధరావత్తు
1. కజాడి వీధి అనగా శివాలయం నుండి హాస్పిటల్ వీధిని కలుపుచున్న రోడ్డు	రు. 3300	రు. 165
2. స్కూలు వీధి అనగా శివాలయంనుండి యు. యల్. సి. యం. బ్రాంచి స్కూలు ద్వారా మెయిన్ రోడును కలుపుచున్న రోడ్డు.	రు. 3200	రు. 160

పెద్దాపురం,
తూర్పు గోదావరిజిల్లా.
కా. శేషయ్య,
మునిసిపల్ కమిషనరు.

AVRA-592

రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సీలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.

బ్యాంకుఉద్యోగి హత్యానేరం

విజయకుమార్‌ను రిమాండులో వుంచాలని వుత్తర్వు

మద్రాసు, మే 6: ఆంధ్రాబ్యాంకు అశోక్‌నగరు బ్రాంచి సూర్యనారాయణ హత్యకేసు సందర్భమున పరారీఅయి కొద్దిరోజులక్రితం పట్టుబడిన విజయకుమారును ఇవ్వాళ వానిని అరెస్టుచేసిన సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాంసింగ్ రెండవ రాజధాని మాజిస్ట్రేటుముందు హాజరుపర్చారు. మాజిస్ట్రేటు సెంట్రల్ జైలులో రిమాండులోవుంచి మే 11 న హాజరు పర్చాలని వుత్తర్వుచేశారు.

సబ్ ఇన్‌స్పెక్టరు రాంసింగ్ విజయకుమార్‌ను ఉత్తరప్రదేశ్‌లో గంగా తీరమునవున్న పాపామావ్ వద్ద అరెస్టు చేశారు.

హత్య జరిగిపోయిన తరువాత విజయకుమార్ పెరంబూర్‌లో రైలు కిక్కడనుండి చెంగుబూరు వెళ్ళాడు. ఆ తరువాత పూనా, సికింద్రాబాదు, ఇటార్సి, మొదలైన స్థలాల్లో తిరిగినట్లు తెలుస్తోంది.

మద్రాసునుండి బయలుదేరే టప్పుడు అతనిదగ్గర రు 6500 లు వున్నాయి. అంగుళీయకం వేలు. పాపామావ్‌లో ఒక పల్లరపం పరిశ్రమలో పెట్టాడు.

విజయకుమార్ చాలా చిన్న వయస్సులోనే స్వగ్రామం మీర్జాపూర్‌ను వదలిపెట్టాడు. అతని తండ్రి ప్రస్తుతం సాగర్ (మధ్యప్రదేశ్) లో మిరాయి వ్యాపారం చేసుకుంటున్నాడు.

గత ఫిబ్రవరిలో విజయకుమార్ మీర్జాపూర్ వెళ్ళి రెండురోజులవున్నట్లు తెలిసింది. అక్కడ కొంతమందికి తాను సెలకు రు 700 లు సంపాదిస్తున్నట్లు, మద్రాసులో సినిమాల్లో ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పాడట.

ఏప్రిల్ 22 తేదీన మద్రాసు పోలీసు ఉద్యోగి మీర్జాపూర్ చేరారు. అక్కడ విజయకుమార్ పోలీసనుకొని వున్నట్లు తెలిసింది. సకుడు లేక సహచరి అనే పేరతో రాబర్టసన్‌గంజ్, సిర్సీలలో తిరుగుతున్నట్లు కూడా వినవచ్చింది. దరిమిలా విచారించగా ఈ సకుడు వాలుగు సెలల క్రితం ఇంకొకరితో కలిసి పాపామావ్‌లో బైప్రూఫ్ కానింగ్ ఇండస్ట్రీ అనే పేరుతో పల్లరపం వ్యాపారం ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఏప్రిల్ 30 తేదీన పోలీసు ఉద్యోగి ఆచూకీ ఇచ్చిన ఇద్దరువ్యక్తులు హెడ్ కానిస్టబుల్‌తో కలిసి సాయంత్రం 7 గంటలకు పాపామావ్‌లో బస్సుస్టాండు వద్ద విజయకుమార్‌ను అరెస్టు చేయగలిగారు. ఆ మర్నాడు ఉదయం అల్లాబాదుజిల్లా మాజిస్ట్రేటు ముందు హాజరుపరచి వానిని మద్రాసుకు తీసుకొని వెళ్లేందుకు అనుమతి పొందారు.

విజయకుమార్ బసను గాలించగా రు 148 లరొఖం, రుద్ వేలకు పార్టనర్ షిప్ దస్తావేజు దొరికాయి. ఈ అయిదు వేలను పోలీసులకు ఇచ్చివేయవలసిందిగా భాగస్వామికి చెప్పినట్లు తెలిసింది.

మద్రాసు వదలిన తరువాత జోగీందర్ సింగ్ కలవలేదని విజయకుమార్ చెప్పినట్లు తెలుస్తున్నది.

గుంటూరు బాలానంద కేంద్రం

గుంటూరు, మే 2: గుంటూరు బాలానందకేంద్రం పర్యవేక్షణ సమావేశం శ్రీ ఎన్. ఎస్. ఆర్. పంతులు అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు వార్షిక నివేదిక చదివారు. ఈ కింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ ఎన్. ఎస్. ఆర్. పంతులు. ఉపాధ్యక్షులు-శ్రీ ఎస్. ఆర్. అవధాని, ఎస్. ఎస్. అబ్బాయిలు నాయుడు. కోశాధికారి-శ్రీ వల్లూరి జగన్నాథరావు. కార్యదర్శి-శ్రీ కె. కె. విశ్వేశ్వరరావు. కార్యవర్గ సభ్యులు--శ్రీ యం. ఎస్. జోగయ్య, ఏకొండయ్యగుప్తలు. లక్ష్మీ గాజు సూర్యనారాయణశెట్టి. తిరుపతుల నాగేంద్రం గారలు.



బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి తయారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

1922 పరిశ్రమలకు మద్రాసు స్టేట్ ప్రోహిబిషన్ చట్టం 1923లో 5-వ చట్టం 1956 XXX ఆంధ్ర చట్టంలో పొందుపరచబడిన 1922 పరిశ్రమలకు మద్రాసు స్టేట్ ప్రోహిబిషన్ చట్టం 1923లో 5 వ చట్టం క్రింద కడపజిల్లా కొగిలేలపెంటలోని ఎమ్. ఎస్. దగోనియా మినరల్ ప్రేకింగ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని రూ. 75,000 అప్పు అడిగింది. రూ. 20,000 ఖర్చుతో అదనపు భవనాలను నిర్మించుటకు, రూ. 25,000 తో స్పేర్‌లను కొనుటకు 12,000 తో రెండు ఆయిల్ ఇంజన్లను కొనుటకూ, రూ. 15,000 పాత అప్పులను తీర్చుటకు ఈ అప్పు అడగబడింది. విశ్వసనీయ పురం గ్రామంలోవున్న భూములను, భవనాలను-నివాసగృహాలు, ఫ్యాక్టరీ-మెషీన్లను యింగుకు హామీ యిచ్చింది. ఎవరికైనా యీ సహాయం చేయదలచినట్లయితే తాము పన్ని అభ్యంతరం వెప్పే ఉద్దేశమున్నదని హైదరాబాదులోని ప్రాంతీయ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరుకి తెలియజేయాలి. అప్పును తిరిగి తీసుకునే గడువు, చిరునామా, వృత్తుల వివరాలను తెలుపాలి. అభ్యంతరానికల కారణాలను కూడా సంగ్రహంగా తెలుపాలి. మిగి నోటీసు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, హైదరాబాదు, కీయీ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుంచి 30 రోజులలోగా అందాలి. ఏమైన అభ్యంతరాలు వుంటే వాటిని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, హైదరాబాదు-దక్కన్, హైదరాబాదు బిరాగ్ ఆలీ లేన్‌లోనున్న ఆయన కార్యాలయంలో వింటారు. ఆయన అల్లా వాటిని వినగల తేదీ ముందుగా ప్రకటింపబడుతుంది.

డైరెక్టరు,
పరిశ్రమలు, వాణిజ్యశాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విచ్ఛిన్నం అని శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజారోజుకూ రోగిని మరు. ఏమీపానికి తీసుకునేస్తుంటుంది అరుదులో శరీరంలో కాపీ. మానసికంగా కాపీ శ్రమపడడానికి అయిష్టత నడుం నొప్పి దృష్టి మాంద్యం తొందరపడ్డ తిమ్మిరి పర్వ పొడాంతంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటుంది. ఈ లక్షణాలు గొంతెత్తడంలోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్తరోత్తరా అమితదాహం ఆకలి పోరు గొంతు ఎండుపోవుట, దురద. కాళ్లలో నల్లదం ఉబ్బు తగ్గడం శరీరమంతా పోట్లు. కళ్లమీద కళ్లపొర టి పిలుపులు రాత్రుండు తదితర తీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది "వీనస్ దారం" విక్రయదారి. వేలాదిమంది కమనం పొందిన మృత్యువువాత పడకుండా తప్పించుకొన్నారు "వీనస్ దారం" విక్రయం ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను. ఎనిమిదుగురు పారమలతోను స్వాభావికమైన పరిమళాలతోను తయారుచేయబడ్డది. ఈ చికిత్స మొదలు పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి శరీరంలో మూత్ర విసర్జన చేయడం విలిచిపోతుంది. కొద్ది రోజులలోనే పీకకు పగానికి పైగా స్వనిత చేకూరినట్లనిపించును. "వీనస్ దారం" ఖర్చు తక్కువ. విరుద్ధమైనది తీసుకోవడం మరణం ప్రత్యేక కతిని పథ్యాలు కాపీ లంఘన చేయవలసినవసరంకాపీ వుండదు రోగులు పుష్టి పొందుటకై బలవర్ధకమైన విశేష ఆహారములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాల కల పారిస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు 6.75 వ పై మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం దొరకుచోటు.

వీనస్ రీసర్చి లేబరేటరీ, (A P.)
పో బా నెం. 587, కలకత్తా.

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్, మదరాసు-17

Swastik
స్వస్తిక్ పర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

క్రీడారంగం

భారతబౌలర్లసామర్థ్యం

కేంబ్రిడ్జి జట్టు 223 పరుగులకు అవుటు

కేంబ్రిడ్జి, మే 6: భారత క్రికెట్ జట్టుతో నేడు ఫెన్నర్స్‌తో ప్రారంభమైన మూడురోజుల పోటీలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంజట్టు మొదటి ఇన్నింగ్సులో 223 పరుగులకు అవుటు అయ్యారు. ఆట ముగిసేసరికి భారతజట్టు రెండు వికెట్ల నష్టానికి 88 పరుగులు చేశారు.

కేంబ్రిడ్జి ఇన్నింగ్సులో మొదటి నుంచి చివరివరకు భారత ఆటగాళ్ళు చాలా సమర్థంగా బాల్ చేశారు. 'పిచ్' బౌట్స్‌మన్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ ఆ మాత్రం పరుగులకు కేంబ్రిడ్జి జట్టును అవుటుచేయడం వెప్పదగిన విషయం. కేంబ్రిడ్జి కాప్టన్ డేవిడ్ గ్రీన్ ఒక్కడు విశేషమైన ప్రతిభ ప్రదర్శించి 80పరుగులు చేశాడు. గ్రీన్ 135 నిమిషాలసేపు బాట్ చేశాడు. ఒక 'సిక్స్', ఎనిమిది బౌండరీలు కొట్టాడు.

భారతి బౌలర్లలో బాపూ నడ్కర్ణి 47 పరుగులకు 4వికెట్లు తీసుకొన్నాడు. భారత ఆటగాళ్ళు ఫీల్డింగు, క్యాచింగ్ వికెట్ కీపింగ్ సంతృప్తికరంగా లేవు. విజయసింహ ఒకపారి చాలా నేర్పుతో బంతి పంగుపట్టుకొని ఒక బాట్స్‌మన్‌ను అవుటుచేసి ప్రేక్షకుల మన్నన పొందాడు.

భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో కంట్రాక్టర్ 46 పరుగులు. ఉమ్రిగార్ అవుటు కాకుండా 4 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం మొదటి ఇన్నింగ్స్—కర్బి 20, రోజ్ 1, గ్రీన్ 80, మిన్నీ 28, ప్రైజ్ 1, వైట్ 4, బెర్నార్డ్ 8, హాలాండ్ (రన్ అవుటు) 36, బ్రాడ్ (వాట్ అవుటు) 35, బ్రాడ 8కి 0, డ్రస్ పెనాంట్ 1, ఎక్ స్ట్రా 14. మొత్తం 223.

బౌలింగ్ వివరాలు:

దేశాయ్	10-4-23-1
జయసింహ	12-2-41-0
గుప్తే	28-11-49-3
ముద్దయ్య	19-5-49-1
నడ్కర్ణి	22.4-11-47-4

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్—కంట్రాక్టర్ (రన్ అవుటు) 46, అప్టే 0, ఉమ్రిగర్ (వాట్ అవుటు) 40, జయసింహ (వాట్ అవుటు) 0, ఎక్ స్ట్రా 2. మొత్తం రెండు వికెట్లకు 88.

భారతజట్టుకు విందు

భారతి పావల్ క్లబ్ క్రిందటి ఆదివారం లండన్‌లో భారతి క్రికెట్ జట్టు గౌరవార్థం విందు చేసింది. పార్లిమెంటు లేబర్ పార్టీ సభ్యుడు శ్రీ అయాన్ మికార్డో భారతజట్టుకు స్వాగతమిచ్చారు. భారతజట్టు మానేజరు ఫతేసింగ్ జీ గయక్వాడ్, కాప్టన్ డి. కె. గయక్వాడ్ కృతజ్ఞత తెలియపరిచారు. క్లబ్ సభ్యురాలు శ్రీమతి ఎమ్. ఎల్ కృపలానీ భారతజట్టుకు దత్తాత్రేయ విగ్రహం బహూకరించారు.

బెయిటన్‌కప్ హాకీ

సెమిఫైనల్‌కు పదాతిబలం చేరిక

కలకత్తా, మే 6: బెయిటన్‌కప్ హాకీ టూర్నమెంటులో నేటి సాయంకాలం పదాతిబలం జట్టు 3-1 గోల్సులో మహమ్మడన్ స్పోర్టింగును ఓడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నారు.

అంతకుముందు జరిగిన మరొక క్వార్టర్ ఫైనల్ పోటీలో తూర్పు బెంగాల్ జట్టు ఒక్క గోలుతో పోలీసు ఎథ్లెటిక్ క్లబ్‌ను ఓడించారు.

పదాతిబలం జట్టు గొప్పగా ఆడినారు. వారు మహమ్మడన్స్‌పై విజయం సాధించడం తగిఉన్నది. పదాతిబలం జట్టు తరపున హరదియాల్ సింగ్ రెండుగోల్సు, మూర్తి ఒక గోలు, మహమ్మడన్స్‌పక్షాన సుల్తాన్ రసూల్ ఒక గోలు చేశారు.

మొదటి పోటీలో తూర్పు బెంగాల్ తరపున డిఫాదార్ ఒకగోలుచేసి తన జట్టుకు విజయం చేకూర్చారు.

మైసూర్, భోపాల్ పోటీ తిరిగి డ్రా

మద్రాసు, మే 7: మద్రాసు హాకీ సంఘం ఇన్విటేషన్ హాకీ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్ రౌండులో భోపాల్ బ్లూస్‌కు, మైసూరు జట్టుకు గత సాయంకాలం రెండవసారి జరిగిన పోటీ తిరిగి డ్రా అయినది. ఉభయపక్షాలవారు గోలు చేయలేదు.

సెంట్రల్ పోలీస్ లైన్స్ జట్టు విజయం

హైదరాబాదు, మే 6: నెహ్రూ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్స్‌లో నేటి సాయంకాలం ఇక్కడి పోలీసు స్టేడియమ్‌లో జరిగిన పోటీలో హైదరాబాదు సెంట్రల్ పోలీసులైన్స్‌జట్టు 2-1 గోల్సులో బెంగుళూరు జట్టును ఓడించారు.

ప్రథమార్థంలో మొదట బెంగుళూరు జట్టుతరపున రైట్ ఇన్ ముబీబుల్లా గోలు చేశారు. 33 వ నిమిషంలో పెనాల్టీ ఆధారంగా పోలీస్ జట్టు ఒక గోలు చేశారు. ద్వితీయార్థంలో పోలీస్ జట్టు తరపున లెఫ్ట్ అవుటు అబ్దుల్లా ఒక గోలు చేశారు.

విశాఖపట్టణం గోల్డ్‌కప్ ఫుట్ బాల్

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్టణం, మే 6: ఫ్రెండ్స్ లీగ్ నిర్వహిస్తున్న శ్రీ గ్రంథి నరసింగరావు మెమోరియల్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటుకు క్రిందటి శనివారం న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకరం ప్రారంభోత్సవం చేశారు.

ఆ రోజు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పోటీలో మా రింగ్ సార్ క్లబ్ జట్టు 2-0 గోల్సులో స్పోర్ట్సుమన్ క్లబ్‌ను ఓడించారు.

క్రిందటి ఆదివారం విశాఖపట్టణం పోలీసుక్లబ్ జట్టుకు, శ్రీకాకుళం పోలీస్ క్లబ్ జట్టుకు జరిగిన మొదటి పోటీ డ్రా అయినది. ఉభయపక్షాలవారు చెరొక గోలు చేశారు.

నిన్న రెండవపర్యాయం జరిగిన పోటీలో విశాఖపట్టణం పోలీసుక్లబ్ జట్టు 5-1 గోల్సుతో శ్రీకాకుళం పోలీసుక్లబ్‌ను ఓడించారు.

విశాఖపట్టణం స్పోర్ట్సుమన్‌క్లబ్ జట్టుకు, విజయవాడ భద్రయ్య మెమోరియల్ క్లబ్ జట్టుకు జరిగిన పోటీ డ్రా అయినది.

విజయవాడలో క్రికెట్ పోటీ

విజయవాడ, మే 6: క్రిందటి ఆదివారం ఇక్కడి ఆంధ్ర జింఖానా మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో ఎన్. ఆర్. సి. సి. జట్టు రెండు పరుగుల తేడాతో ఆర్. వై. సి. సి. జట్టును ఓడించారు.

స్కోరు వివరాలు: ఆర్. వై. సి. సి.—50 (ఎ. మూర్తి 24; కె. ఆర్. కె. మూర్తి 18 పరుగులకు 3, కాళి విశ్వనాథం 6 పరుగులకు 3) ఎన్. ఆర్. సి. సి.—9 వికెట్లకు 52 (ఉపేంద్ర శర్మ 20 నాట్ అవుటు; శ్రీనివాసరావు 19 పరుగులకు 5).

తణుకులో బాస్కెట్ బాల్ పోటీలు

తణుకు, మే 6: ఆంధ్ర అమెచ్యూర్స్ సంఘం యాజమాన్యాన ఇక్కడి మే 22, 23, 24 తేదీలలో "శ్రీ నిడదవోలు వెంకటరామయ్య ఆంధ్ర ప్రదేశ్ బాస్కెట్ బాల్ పోటీలు" జరుగుతవని కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. శర్మ తెలియపరచుతున్నారు. పాల్గొనగోరువారు మే 12వ తేదీలోగా దరఖాస్తులు కార్యదర్శికి పంపవలసి ఉంటుంది.

హైదరాబాదులో ఫుట్ బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాదు, మే 6: హిరం ఫుట్ బాల్ శిక్షణ కేంద్రం యాజమాన్యాన ఇక్కడి గోషామహాల్ పోలీసు స్టేడియమ్‌లో మే 15 నుంచి జూన్ 14 వ తేదీ వరకు ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ చెప్పారు. 16 సంవత్సరాలలోపు వయసు కలిగిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ గరపడం జరుగుతుంది. 45 మందికి పైగా చేర్చుకొంటారు.

బర్మా బియ్యం

కొనుగోలు రంగూన్‌లో చర్చలు

రంగూన్, మే 6: భారత బర్మా దేశాలు 1956 లో చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి, ఈ దేశం నుంచి బియ్యం కొనుక్కొనే విషయమై అధికారులతో సంప్రతించటానికి ముగ్గురు భారతి ఉద్యోగులు ఇక్కడికి వచ్చారు. ఈ సంప్రతింపులు కొన్ని రోజులపాటు జరుగుతాయని తెలిసింది.

పాకిస్తాన్‌కు బర్మా బియ్యం

రంగూన్, మే 6: లక్షటన్నుల పైచిలుకు బర్మా బియ్యమును, బియ్యపు దినుసులను పాకిస్తాన్ కొనేటట్లు, బర్మా-పాకిస్తాన్ మధ్య ఒక ఒడంబడిక కుదిరినట్లు నేడు తెలియవచ్చింది.

ఈ బియ్యానికి బదులు, బర్మా, పాకిస్తాన్ నుంచి వివిధ వస్తువులను దిగుమతి చేసుకొంటుంది.

మే 9 న స్థానిక శెలవు

హైదరాబాదు, మే 6: అసిఫ్‌నగర్ ఉపఎన్నిక సందర్భంగా ఆ నియోజక వర్గ పరిధిలో మే 9 నేదీన స్థానిక శెలవు దినంగా ప్రకటించడానికి ప్రభుత్వం హైదరాబాగుజిల్లా కలెక్టరుకు అధికారం ఇచ్చింది.

ఆకాశవాణి

శనివారం, మే 9

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 దత్తాడ పాండురంగరాజు (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 బాలానందం.

మ॥ 12-30 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1 కార్యక్రమం 1-30 లలిత సంగీత: జి. కృష్ణమూర్తి 1-50 తె. వా. 2 ఆదర్శ అధ్యాపకుడు గోఖలే (హిందీ ప్రసంగం) 2-10 ఉ. వా. 2-20 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 'నగరవాణి' 7 తె. వా. 7-15 రవీంద్రనాథ్ టాగూర్ (ఉర్దూ రూపకం) 7-30 రవీంద్రుని విశ్వజనీనత: భవిష్యద్భారతము-ప్రసంగం 7-40 (ఉర్దూ ప్రసంగం) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 మాతింగి: నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 రేడియో వార్తాచిత్రం 8-40 ఢిల్లీనుండి రిలే 8-55 సుగమ సంగీత్ 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 అ. భా. సంగీత కార్యక్రమం బిస్మిల్లాఖాన్బృందం శివానాయ్ (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవరెలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎవరెలె 2-10 వయొలిన్: నిలయ విద్యాంసుడు 2-20 ఎవరెలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎవరెలె 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గోఖలే గాంధీజీ: ప్రసంగం డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య 7-30 ఎవరెలె 7-40 లలిత సంగీత 7-50 ఎవరెలె 9-15 హాస్యవల్లరి (విజయవాడనుండి రిలే) 9 30 ఎవరెలె 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని 7. తె. వా; 7-15 దత్తాడ పాండురంగరాజు 7-45 సంగీత శిక్షణ 8. అం. వా; 8-15 హిం. వా;

మ॥ 12-30 వనితావాణి 1. కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుంచి రిలే), 1-30 లలిత సంగీతం 1-50 తె. వా; 2. ఆకాశవాణి కి కార్డులు 2-20 బొమ్మరిల్లు.

సా॥ 6. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసుల కార్యక్రమం 7. తె. వా; 7-15 గోఖలే గాంధీజీ. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య-ప్రసంగం 7-30 రవీంద్రుని విశ్వజనీనత: ప్రసంగం 7-40 ఫీల్ గీతాలు 8. మాతింగి: టాగూర్ 'చాండాలిక' నాటికకు తెలుగు అనుసరణ 8-30 రేడియో వార్తాచిత్రం 8-40 ఢిల్లీనుండి రిలే 8-55 విరామ సంగీతం 9. అం. వా; 9-15 హాస్యవల్లరి 9-30 అ.భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది ప్పావల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 ఇ. రామచంద్రన్ 8 మధురగీతం.

మ॥ 1 పిల్లల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా. 2-10 వీణవు: నిలయవిద్వాంసుడు 2-30 వి. జయలక్ష్మి.

సా॥ 5 30 ఎమ్. ఎస్. పద్మ 6-05 ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 గోపాల కృష్ణగోఖలే-తమిళ ప్రసంగము (తిరుచ్చి నుండి రిలే) 6-25 గ్రామ నిశ్చిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తె. వా. 7-30 జి. గౌరి 8 ఆర్. కృష్ణవేణి: వీణ 8-30 రేడియో వార్తాచిత్రం 8-40 ఢిల్లీ రిలే. 8-55 వాద్యసంగీతం 9 సంగీత్ మృతం 9-15 లలిత సంగీతం 9-30 అ. భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవరెలె 7 తె. వా. 7-15 రవీంద్రసంగీత 7-30 ఎవరెలె 8 అంగ్లమున వార్తలు.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 1 కదంబం 1-30 అం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం 2-10 పిల్లల కార్యక్రమం (తమిళం).

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 అం వా. 6-05 ఎవరెలె 6-15 ఎ. పద్మావతి: వీణ 7 తె. వా. 7-15 పలగీతమాల 7-30 తిరుచ్చిఎలె 8 మాతింగి నాటిక: (విజయవాడనుండి రిలే) 8-30 రేడియోరూరల్ ఆర్. వారాయణస్వామి 9 అం. వా. క్రీడాసమీక్ష 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 7:

పవరను (చిల్లరధర)	రు. 80-8-0
ఫైన్ బంగారం తులం	126-0-0
నూపా బంగారం	రు. 124-4-0
వెండి దిమ్మెలు రెడ (100తు)	204-8-0
వెండి చిల్లరధర (తులం)	2-1-6

వేరుశెనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 372-50

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకంపన్నుతో సహా)

వేరుశెనగపప్పు

(531 పౌనుల బారువ 1-కి)

(ఎండుకొలపు వేరుశెనగపంట)

సుపీరియర్	రు. 189
బోల్డు	రు. 184

కొబ్బరినూనె

(37½ పౌనుల డబ్బా 1-కి)

క్వీలన్ యం. యస్.	రూ 39.50
ఆగోస్	రూ 38.25
రాజా	రూ 38.25

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 తిరుపత్తూరు	330

చక్కెర

(2 హం)

పారిస్ 'N'	114.00
కలకత్తా	117.50

హనుమాన్ జంక్షన్ మార్కెట్

ఆకుగొలను, మే 6: హనుమాన్ జంక్షన్ మార్కెట్‌లో ధరలు ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉన్నవి:

ధాన్యం 166 పౌన్లు బస్తా:

అక్కుళ్లు మొదటి రకం	25-0-0
అక్కుళ్ళు రెండవ రకం	24-12-0

బియ్యం 246 పౌన్లు బస్తా:

అక్కుళ్ళు	57-0-0

నూకలు 146 పౌన్లు బస్తా:

మొదటి రకం	40-0-0
రెండవ రకం	35-0-0

తవుడు 164 పౌన్లు బస్తా:

మొదటి రకం	13-0-0
రెండవ రకం	12-0-0

పిట్టు 110 పౌన్లు బస్తా:

మొదటి రకం	6-0-0
రెండవ రకం	5-0-0

(స్వ. మి.)

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, మే 6:

జూలైవాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	34.95
ముగింపు ధర	35.08

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 7:

వెండి రెడీ	రు. 200.7-0
బంగారం రెడీ	రు. 122 14-0
పవరన్	రు. 78-4-0

హైదరాబాద్ మార్కెట్‌కు సెలవు

హైదరాబాదు, మే 7: నేడు అమావాస్య అయినందున ఇక్కడ మార్కెట్‌కు సెలవు.

శ్రీశైలందేవాలయానికి నిజాం విరాళం మళ్లీ ఇప్పించాలని కమిషనర్ విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6: శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవాలయానికి పూర్వము సర్ఖిఖాస్ ఆదాయంనుంచి ఏటా ఇస్తూవుండిన విరాళాన్ని మళ్ళీ ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ తారపోరెవాలాకు ఒక విజ్ఞప్తిని పంపించారు.

నిజాం 1304 ఫసలీనుంచి 1347 ఫసలీవరకు ఏటా రు 130 లు పుష్పగిరి ముఖంద్వారా మల్లికార్జునస్వామికి ఇస్తూవుండేవారు. కాని తరువాత ఏ కారణంవల్లనో ఆ విరాళాన్ని ఆపివేశారు. పూర్వం ఇచ్చే విరాళాన్ని మళ్ళీ నిజాంచేత ఇప్పించవలసిందిగా శ్రీ లక్ష్మయ్య తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

టిబెట్ సమస్యపై అఖిలభారతగోష్ఠి

కలకత్తా, మే 6: టిబెట్ విప్లవం మూలంగా ఏర్పడ్డ సమస్యలను గురించి చర్చించే నిమిత్తం, యీనెల 30, 31 తేదీలలో యిక్కడ ఒక అఖిలభారత గోష్ఠి జరుగుతుంది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్, దీనికి అధ్యక్షతవహిస్తారు.

ఆచార్య జె. బి. కృపలాని, ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు. వివిధ ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతినిధులు దీనికి హాజరుఅవుతారని భావిస్తున్నారు. తమ ప్రతినిధి ఒకరిని పంపవలసిందిగా దలైలామాను కోరారు.

ఓడియన్ - మద్రాసు

రోజూ సా॥ 5, రాత్రి 9-15లకు మరియు రాబోవు ఆదివారం ఉ॥ 10 గంటలకు

23 వ విజయవంతమైన వారం

కడపటి కొద్ది దినములే!

వదలుకొనవద్దు ... నేడే చూడండి

ఆలస్యము చేసిన ఆశాభంగము

సిసిల్ బి డెమిల్ల చేతయారుచేయబడిన

ది టెన్ కమాండ్‌మెంట్స్

విస్టావిజన్ మరియు టెక్నికలర్‌లో

పారమౌంట్ చిత్రం

కావలెను

పెరవలిలో (పశ్చిమగోదావరిజిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావలెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను: పర్మినెంటుగల్ హైస్కూలు చిత్తూరు (ఆంధ్ర),కు సోపల్ స్టడీస్, మేథ మేటిక్స్, సైన్సు, పి.ఇ.టి. లలో ట్రెయిన్డు టీచర్లు కావలెను. కరెస్పాండెంటుకుదరఖాస్తుచేయవలెను.కరస్పాండెంటు, క్యాంపు,సౌత్ ఆర్కాటియా, కొడైకెనాల్. దరఖాస్తుకాపీనిఇక్ స్పెక్టరెస్ ఆఫ్ గర్లస్ స్కూల్సు, నెల్లూరు పర్కిల్, నెల్లూరువారికిన్ని పంపవలెను.

నోటీసు

కోరాపుట్, పోలీసు మెటర్నిటీ వార్డులో దాయిగా పనిచేయుటకు, లోగడ అనుభవమున్నూ తగిన అర్హతలు గలవారినుండి యీ క్రింది సంతకందారుకు 25-5-59 లేదీన లేక ఆలోగా దరఖాస్తులు చేసునట్లు పంపగోరడమైనది. దరఖాస్తుదార్లు తమ వయస్సు పగైరా వివరములు తెలుపవలెను. సెలకు రు. 60 ఫిక్స్డ్ జీతము, ఉచితనివాసము యివ్వబడును. ఎన్నుకొనబడినవారికి ఒరియా తెలియకున్న పనిలో చేరిన లేదినుండి 6 నెలలలోగా నేర్చుకొనవలెను.

ఏ. హాఫిజ్ ఇ. పి. ఎస్.
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
కోరాపుట్.

చిట్ టెండరు నోటీసు

సీలు చేయబడిన టెండర్లు పి.డబ్ల్యు.డి. వాల్తేరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే మహారాణిపేటలో వున్న వారి ఆఫీసులో 30-5-59 లేదీ సా. 3 గం.ల వరకు శ్రీకాకుళము గవర్నమెంటు ఆర్టు కాలేజి భవనము మేడ కట్టుటకు తీసుకొనబడును.

1. కంట్రాక్టు ఫారము-కొటు.
2. బలానా పూర్వకముగా స్పెషల్ బిల్డింగులు డివిజనలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఏరియాలో వున్న స్టేటుబ్యాంకులలో కట్టవలసిన ధరావత్తు పైకము రు. 5,200.
3. టెండరు ఫారము ఖరీదు-వాపసు కొబడదు. రు 10-20 న. పై.
4. సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసులో టెండరు ఫారము దొరకు లేదీ 14-5 59 నుంచి.

సూపరింటెండింగు ఇంజనీరు
వాల్తేరు సర్కిలు.

శుక్రవారం 8-5-59 నుండి విడుదల
అశోక్ & రాజకుమారి (మదరాసు)

రోజూ మ॥ 3 సా॥ 6-15 రా॥ 9-30
అడ్వాన్సు బుకింగు:
ఉ॥ 9 నుండి మ॥ 12 గంటలకు

'నాచ్ ఘర్'

చిత్రంలో వి ఆకర్షణలు!!
బంగారా, రాక్ &రోల్, శాస్త్రీయ నృత్యాలు - రంగులలో! క్వావాలి! వినోద సన్నివేశాలు.

తారాగణం: * ఆశోక్ కుమార్. * సుజాతాపే * గోపీకృష్ణ. * కమలాలక్ష్మణ్. * హెలెన్. * దుమల్.
సంగీతం: ఎస్. దత్తా

విజయవంతమయిన 5వ వారం

నేడే చూడండి!

"మీ కోసం, మీ బ్రాహ్మణ్యం కోసం, మీలో ఒకడుగా ఉండటంకోసం, అల్లారు ముద్దుగా

పెంచిన సోదరుణ్ణే వదలుకున్నాను."—

"పెంచిన వాణ్ణి మంచి మార్గాన పెడదామని వెళ్లిన నేరానికి అత్యుత్తమ సాధ్వి నా భార్యను ఇంటినుంచి వెళ్లగొట్టాను."

—విశ్వనాథశాస్త్రి.

శారదా పిక్చర్స్
జయభేరి
దర్శకత్వం.. పి. పుల్లయ్య బి.ఏ
నవయుగ రజత.



Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor S. Sambha Prasad.